నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | సెప్టెంబర్ 20, 2023 | www.navatelangana.com

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



నవతెలంగాణ-దేవరకొండ

గణేష్ నవరాత్రి ఉత్సవాలను, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు తెలిపారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ ఆలంపల్లి నరసింహ అధ్యక్షతన జరిగిన శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. వినాయక విగ్రహాల స్థాపన నిర్వాహకులు తమ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ సంతోష్ కిరణ్, కమిషనర్ వెంకటయ్య, సిఐ నాగభూషణరావు ,మున్సిపల్ ఏఈ రాజు, మండపాల నిర్వాహకులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

21న ఉచిత క్యాన్సర్ శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 21న డాక్టర్స్ కాలనీలోని అపోలో రీచ్ ఆస్పత్రిలో ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం వాంతులు, హార్ట్ బర్న్, పొత్తి కడుపు ఉబ్బరం, నొప్పి,కామెర్లు, భారీ రక్తస్రావం, మెడ, థైరాయిడ్ గ్రంధి గడ్డలు, రొమ్ము లో కంతి, రొమ్ము మీద పుండ్లు, ఋతుక్రమంలో మార్పులు, తెల్లబట్ట అయ్యే వారిలో రక్త చారికలు ఉండుట,బరువు తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు, ఆకలి మందగించడం విరోచనాలలో రక్తం పడుట,, ఆహారం తీసుకోవడంలో కష్టపడటం, నోటిలో తెల్ల, రక్త మచ్చలు, మానని పుండ్లు ఉన్నవారు సంప్రదించగలరని కోరారు. కన్సల్టెంట్ సర్జికల్ సైకాలజిస్ట్, లాప్రోస్కోప్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ అజేష్ రాజ్ సక్సేనా, కన్సల్టెంట్ రేడియేషన్, అంకాలజిస్ట్ డాక్టర్ శిల్పారెడ్డి హాజరై వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 08689-243 555, 868644888 లకు సంప్రదించాలన్నారు.

అంగన్వాడీల సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు

- ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఐసిడిఎస్ ఆఫీసు ముందు జరుగుతున్న 9వ రోజు నిరవధిక సమ్మె లో భాగంగా బతుకమ్మలాడుతూ నిరసన తెలిపారు. సమ్మె శిబిరానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హాజరై మద్దతు ప్రకటించి మాట్లాడుతూ రాష్ట్రంలో 70 వేల మంది గత 48 సంవత్సరాలుగా పేద మహిళలకు రక్తహీనత పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయుటకు ఎంతగానో కృషి చేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయాలకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇందులో 90 శాతం మంది దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలని వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని ఆలోపు వారికి గౌరవ వేతనాలు కాకుండా కనీస వేతనం టీచర్ కు 26 వేలు, ఆయాకు 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు విమర్శించారు. నల్లగొండ జిల్లా నాటి నైజాం సర్కార్ ను తరిమికొట్టిన పోరు గడ్డ అని వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని అందుకున్న అంగన్వాడీ మహిళలని వారిని ఎమ్మెల్యేలు బెదిరిస్తే భయపడేది లేదని వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పోరాడుతున్న అంగన్వాడీ సంఘాల జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని లేనిపక్షంలో అంగన్వాడీలు చేసే పోరాటాల్లో సిపిఎం ప్రత్యక్షంగా పాల్గొంటూ వారికి అండదండలుగా ఉంటూ పోరాటాలు



మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే. విజయలక్ష్మి, ప్రమీల, యాదమ్మ, కవిత, రేణుక, కళ్యాణి, పద్మ సముద్రమ్మ జ్యోతి, మంగ, ఆయాలు ఎల్లమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ: తెలంగాణ రాష్టం లో జరుగుతున్న అంగన్వాడీ సమ్మె పై ప్రభుత్వం స్పందించాలని, లేకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. దేవరకొండ లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరుగుతున్న అంగాన్ వాడీల సమ్మెలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీలు చాలీ చాలని వేతనాలతో ఎంత కాలం ఇలా వెట్టీ చాకిరీ చేయాలనీ ఆవేదన వ్యక్తంచేశారు. నేడు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు మల్లయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, జిల్లా ఉపాధ్యక్షులు అరుణ, కార్యదర్శి జయ, మమత, సుజాత, నాగమణి, మణమ్మ, స్వప్న, ప్రభావతి, లావణ్య, మహిత, జ్యోతీ, గోపిక, శాంతా బాయి, సువార్త, పార్వతి, లక్ష్మి, కవిత పాల్గొన్నారు.

మర్రిగూడ: అంగన్వాడి ఉద్యోగులు సమ్మెలో ఉన్న సందర్భంగా మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు మర్రిగూడ మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఆయా గ్రామాల సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు ఇన్చార్జ్ ఇప్పించి అంగన్వాడి కేంద్రంలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య కుమారి, సూపర్వైజర్స్ పద్మ, యశోద,ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు,ఆశా వర్కర్లు తదితరులు, పాల్గొన్నారు.

నకిరేకల్: అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. ఏసురత్నం డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: గత తొమ్మిది రోజులుగా సమ్మెలో పాల్గొని సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడిని టీచర్ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి టీచర్ల సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలుపుతూ స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు ఎమ్మార్వో కు సమ్మె వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహకార దర్శి నల్ల వెంకటయ్య, అంగన్వాని టీచర్లు శోభ, జ్యోతి, మేరీ, భారతమ్మ ,సరస్వతి ,సుమలత, కవిత, సుజాత, విజయ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి: అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 9వ రోజుకు నా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య గారు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం చింతపల్లి మండల నాయకులు ఊడిగుండ్ల రాములు అంగన్వాడి ఉద్యోగుల సంఘం సిఐటియు నాయకురాలు కే రజిత ఆర్ శోభ శారద అనంతలక్ష్మి సువర్ణ కలమ్మ జయ శ్రీ విమలాదేవి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ మృతి..
జూలకంటి పరామర్శ



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన రైస్ మిల్ డ్రైవర్ అజీజ్ (60) మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి సందర్శించి పూలమానులేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా విష్ణు సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి సిఐటియు కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, శివరాజు, ఎన్నయ్య, కృష్ణ ,పాపిరెడ్డి, లక్ష్మణ్, విశ్వనాథం తదితరులు ఉన్నారు.

సెంటర్ల తాళాలు పగలగొట్టటం అన్యాయం

నవతెలంగాణ-చండూరు

అధికారులు సంటర్ల తాళాలు పగలగొట్టటం అన్యాయం అనీ సీఐటీయూ, బీఎస్పి, ఏఐటీయూసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు 9వరోజు జరిగిన సమ్మె సందర్భంగా వారు మద్దతు తెలిపారు. బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. ఈ కార్యక్రమం లో, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న బి ఎస్ పి నాయకులు బోట్ల శివ, నేరెళ్ల ప్రభుదాస్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మేడి శాంతి కుమార్, జిల్లా ఇన్చార్జి ఎండీ నజీర్ ఉద్దీన్ అంగన్వాడి నాయకులు సునీత , జగదీశ్వరి , కేదారి,పార్వత, తారక, నాగమణి,శోభ,రాజని,పుష్ప వేణి,శారద,ప్రమీల,ఉష, సత్యమ్మతదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్‌లను తనిఖీ చేసిన అధికారులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బంగారుగడ్డ ఐఓసీఎల్, దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకులను సివిల్ సప్లై అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేల్స్, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జావేద్ మాట్లాడుతూ పెట్రోల్ బంకులను తప్పనిసరిగా మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, ఎయిర్ మిషిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోజువారి పెట్రోల్ డీజిల్ అమ్మకాలపై రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కచ్చితంగా పాటించాలని కోరారు. సివిల్ సప్లై కమిషనర్, డిసిఎస్ఓ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో ఐఓసీఎల్ సేల్స్ మెన్ శైక్ మొగల్ వలి , సివిల్ సప్లై ఆర్ఐ సురేందర్ సింగ్ తదితరులు ఉన్నారు.

సహకార సంఘం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునుగోడు

సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందించే రుణ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీకి మునుగోడు సింగిల్ విండోలో రుణమాఫీ పొందిన 698 మందికి మాఫీ పొందేందుకు రూ.256 లక్షలు పంపగా 371 మంది రైతుల అప్పు ఖాతాలకు రూ.143 లక్షలు జమ చేసి దాదాపు రూ.20 లక్షలు తిరిగి పంట రుణములు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాఫీ పథకంలో ఉండి పూర్తిగా అప్పులు చెల్లించిన వారికి దాదాపు 25 మందికి ఆరు లక్షల రూపాయల చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ప్రజా ప్రతినిధులు తాటికొండ సైదులు, మాలిగా యాదయ్య, సంఘం కార్యదర్శి పి సుఖేందర్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

మండల బంద్ విజయవంతం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్షాలు, నాంపల్లి రెవిన్యూ డివిజన్ సాధన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన మండల సంపూర్ణ బంద్ విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్షాల ఆధ్వర్యంలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, రెవిన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-కేతేపల్లి

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన కేతేపల్లి మండలంలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కేతేపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన బకమ్మ భర్త ఎలమంచయ్య వయసు 44 సంవత్సరాలు. బక్కమ్మ సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి ఆటోలో వస్తుండగా, కేతేపల్లిలో ఆటో దిగి 69 నెంబర్ జాతీయ రహదారిని దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాదు వైపు వెళుతున్న కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. తలకు ఇతర చోట్ల తీవ్ర గాయాలైన బక్కమ్మ 44 అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతురాలి పెద్ద కొడుకు వీరబోయిన భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని సంతోష్ నగర్ లో నివాసం ఉంటున్న రేగులగడ్డ స్వాతి వయసు 28 సంవత్సరాలు సోమవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియ రాలేదు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంఘటన స్థలాన్ని నార్కట్పల్లి సీఐ మహేష్ కుమార్ ,చిట్యాల ఎస్ఐ రవికుమార్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రేషన్ బియ్యం పక్కదారి

మండలంలో చెలరేగిపోతున్న పీడీఎస్ దందా
నామమాత్రపు కేసులతో నిందితులను వదిలేస్తున్న పోలీసులు
నవతెలంగాణ-మాడుగులపల్లి

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా కొంతమంది వ్యక్తులను మరియు కొంతమంది డీలర్లను ఏజెంట్లుగా నియమించుకుని పక్కదారి పట్టిస్తున్నారు. మాడుగులపల్లి, ఉమ్మడి మండలమైన వేములపల్లి పలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి కిలో ఐదు నుండి ఆరు రూపాయలకు కొని వారు దళారులకు పది నుంచి 12 రూపాయలు చొప్పున అమ్ముకుని సొమ్ము చేసుకున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా సేకరించిన బియ్యాన్ని ఒక రహస్య ప్రాంతంలో నిల్వ చేసి అదును చూసుకొని భారీ ఎత్తున క్వింటాళ్లకు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. డీలర్లు, చిరు వ్యాపారులు మాడుగులపల్లి మండల కేంద్రం, చెరువుపల్లి, దాచారం, కనేకల్లు, అభంగాపురం గజాలపురం, పూసలపాడు గ్రామాల నుండి కొనుగోలు చేసిన రేషన్ బియ్యం నల్గొండ వైపు తరలించి అక్కడ స్థానిక వ్యాపారులకు విక్రయిస్తున్నారు. అలాగే తోపుచెర్ల, పాములపాడు, ఆగమోత్కూర్, చిరుమర్తి, ఆమనగల్లు, బొమ్మ కళ్ళు, సల్కునూరు గ్రామాల నుండి సేకరించిన బియ్యం మిర్యాలగూడ వైపు తరలించి అక్కడ స్థానిక దళారులకు విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు



సేకరించిన బియ్యాన్ని చిన్నచిన్న ఆటోలలో తరలించి రెవెన్యూ మరియు పోలీస్ పర్యవేక్షణ తక్కువగా ఉన్న మారుమూల గ్రామాలలో నిల్వ ఉంచి రాత్రి పగలు అనే తేడా లేకుండా వాటిని పెద్ద వాహనాలలో రాష్ట్ర నలుమూలలకు తరలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి మండలంలో ఇంత జరుగుతున్నా సివిల్ సప్లై అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఈ అక్రమ రేషన్ బియ్యం దంధా ని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం:

మిర్యాలగూడ నియోజకవర్గంలో పరిసర ప్రాంతాలలో కొంతమంది దళారులపై పలుమార్లు కేసు నమోదు అవుతున్నప్పటికీ ఖాతర్ చేయకుండా అక్రమార్కులు వారి దందాను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంత జరుగుతున్న కాని సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా దళారులు రెవెన్యూ మరియు పోలీసు అధికారులతో కుమ్మక్కై ప్రతినెల మామూలు పంపిస్తూ దందా కొనసాగిస్తున్నట్లుగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అసలు దందా చేసే వారిని వదిలేసి వాళ్ళ దగ్గర పనిచేసే గుమస్తాలపై, డ్రైవర్లపై కేసులు పెట్టి నామమాత్రంగా విచారణ జరిపి అసలైన వారిని వదిలేస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. దళారులపై కేసులు పెట్టినా కూడా ఏమాత్రం భయం లేకుండా వ్యాపారులు అధికారుల అండదండలతో అక్రమ రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్నారు.

దందా జరిగే ప్రాంతాలు ఇవే:

ముఖ్యంగా దందా సాగించేవారు మారుమూల ప్రాంతాల నుండి రెవెన్యూ పోలీసుల నిఘా తక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలు ఎంచుకుంటారు. అందులో మాడుగులపల్లి మండల కేంద్రం గజలాపురం, అభంగాపురం, కన్నెకల్, ధర్మాపురం, చెరువుపల్లి, దాచారం, గారగుంటపాలెం పెద్దదేవలపల్లి, కుక్కడం, పూసలపాడు, పాములపాడు,ఆమనగల్లు చిరుమర్తి, ఆగమోత్కూర్, బొమ్మకల్ ఈ ప్రాంతాల నుండి నిత్యం కొనుగోలు చేసి పెద్దవాహనాలలో సరిహద్దులు దాటిస్తున్నారని విశ్వసనీయ సమాచారం.

సివిల్ సప్లై అధికారి జావీద్ వివరణ:

మండలంలో రేషన్ బియ్యం దందా డీలర్ల ద్వారా జరుగుతున్నట్లు తమ దృష్టికి ఏమి రాలేదు అని ఒకవేళ అలా జరిగితే అది ఎవరైనా ఉపేక్షించేది లేదని వారిపై ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

గుత్తా, ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్ తల్లి అయిన బంటు ఎల్లమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. వారి వెంట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్ మాలోతు రాణి శ్రీను నాయక్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం తదితరులు ఉన్నారు.

చెక్కులు, పట్టా పాస్‌పుస్తకాలు పంపిణీ చేసిన గుత్తా



నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐదు లక్షల రూపాయలు జడ్పీ నిధులతో పాఠశాల ఆర్చి మరియు ప్రహరీ గోడ నిర్మాణం పూర్తవగా మంగళవారం ప్రారంభించారు. అనంతరం రైతు వేదిక నందు మండల వ్యాప్తిగా మాడ(ట్రై కోర్) పథకం కింద 74 మంది గిరిజనులకు మంజూరైన 91 లక్ష 25 వేల రూపాయల విలువగల చెక్కులను , 70 మంది రైతులకు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న అసైన్డ్ భూమి కి సంబంధించిన ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రైకోర్ కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ ,జడ్పిటిసి కుర్ర సేవ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల చిన్న రామయ్య ,స్థానిక సర్పంచ్ కొత్త మర్రెడ్డి ,ఏఎంసీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్ర శీను నాయక్ ,ఎంపీటీసీ కుర్ర కృష్ణ కాంత్ ,పేర్ల లింగయ్య, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సూర్య నాయక్ ,కో ఆప్షన్ మెంబర్ బాబ్జాన్, మండల యువజన విభాగ అధ్యక్షులు అశోక్ నాయక్, సర్పంచులు బాలు నాయక్, పకీర, శీను, కొండలు, ఉప సర్పంచ్ కేశ బోయిన కొండలు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆర్ఐ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ అండగా కూసుకుంట్ల

నవతెలంగాణ-మునుగోడు

ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకూ అండగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఉంటారని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన చిలకరాజు యాదయ్య గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పంపించిన పదివేల ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రావిరాల కుమారస్వామి, యువజన నాయకులు అయితగోని విజయ్, పాలకూరి రాము పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం కృషి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గం లో క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట ప్రభాకర్ రెడ్డి అన్నారు . మంగళవారం మండలంలోని సింగారం గ్రామంలో మునుగోడు నియోజకవర్గ దైవ సేవకుల ఆత్మీయ సదస్సు హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ తొలి చైర్మన్, మాజీ క్రిస్టియన్ ఎమ్మెల్సీ డి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు మాట్లాడుతూ క్రిస్టియన్ల సమస్యల పరిస్కారానికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు . క్రైస్తవుల ఆశీర్వాదం బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటుందని పేర్కొన్నారు . క్రైస్తవులకు నియోజకవర్గంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. తదనంతరం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రైస్తవుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని , గృహ నిర్మాణ పథకంలో ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గానికి అభివృద్ధి కార్యక్రమాలకు 571 కోట్ల నిధులు మంజూరు కావడంతో 180 కోట్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు . మూడోసారి నియోజవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు జాన్ శాస్త్రి, బిషప్ నీల్సన్, కాలేపు శ్రీనివాస్, ఎంపిపి కర్నాటి స్వామి, బిఆరెస్ జిల్లా నాయకులు లవంగి నర్సింహ, మండల నాయకులు పోలగొని సైదులు, ఆర్.ప్రభాకర్, ఎం.సాగర్, అబ్రాహాము, ఎజ్రా, వరికుప్పల నర్సింహ, అన్ని మండలాల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ తొలి మెట్టు పరిశీలన

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలో అమలు జరుగుతున్న ఎఫ్ఎల్ఎస్ తొలిమెట్టు కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి బి బిక్షపతి మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని అమ్మనబోలు, అక్కెనపల్లి , నెమ్మాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు పరిశీలించారు. ఉపాధ్యాయులకు ఎఫ్.ఎల్.ఎన్ (తొలి మెట్టు) కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులను ఎలా మెరుగుపరచాలని సలహాలు సూచనలు ఇచ్చారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఎలా పెంపొందించాలని . తొలి మెట్టు కార్యక్రమ ఆవశ్యకతను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిగినది. తదుపరి అక్కెనపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమం పరిశీలించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలు మెనూ పాటిస్తున్నారా లేదా అని తెలుసుకోవడం అడిగి తెలుసుకున్నారు.. అట్లాగే మధ్యాహ్న భోజనాన్ని రుచిని పరిశీలించడం జరిగింది. రాగి జావా అందిస్తున్నారా లేదా అని తెలుసుకోవడం జరిగింది. దాని యొక్క ఆవశ్యకత గురించి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశం జి . ప.ఉ పా. అక్కనపెల్లి, ఏ నిరజా జి ప ఉ పా నెమ్మని , సృజనకుమారి జి. ప. ఉ పా అమ్మనబోలు పాల్గొన్నారు.



దంపతుల కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డు ప్రమాదంలో మరణించిన దంపతుల కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో ఉన్న మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జి కళాశాల లో కాంట్రాక్ట్ లెక్చరర్ గా పని చేస్తున్న విష్ణుమూర్తి, అతని భార్య స్వప్న రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత దురదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు. వారి పిల్లలు అనాధలయ్యారని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారి పిల్లల పేరు మీద రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంటా మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, స్థానిక కౌన్సిలర్ ఆలకుంట్ల మోహన్ బాబు, పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు, సూర మహేష్ తదితరులు ఉన్నారు.

బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా సలీం షరీఫ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం తాజాగా నిర్వహించిన గెజిటెడ్ హెచ్‌ఎంల బదిలీల్లో నడిగూడెం, చిలుకూరు, మునగాల, కోదాడ, అనంతగిరి మండలాల ఎంఇఓగా బాధ్యతల్లో ఉన్న యండి సలీం షరీఫ్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కేటాయించబడ్డారు. కాగా మంగళవారం ఆయన ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయునిగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా సలీం షరీఫ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆరోగ్యమహిళా కార్యక్రమం తనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రియాంక మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వివిధ రకాల వ్యాధుల పరీక్షలకు వచ్చే మహిళలకు హాస్పిటల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, కుర్చీలు, టెంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాలలో శీతాకాలంలో ప్రజలకు అంటువ్యాధులు, జ్వరాలు వ్యాపించకుండా వైద్యాధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఆరోగ్య కేంద్రంలో మందుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి మంగళవారం 50 రకాల వ్యాధులకు పరీక్షలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ఎంఎస్ రజియా, డాక్టర్లు స్రవంతి, లింగమూర్తి, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్,ఎంఎల్ హెచ్పీలు హరిప్రసాద్, ప్రవళిక, అనూష, సిబ్బంది పాల్గొన్నారు.



వ్యకాస రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మునగాల

సెప్టెంబరు 28,29వ తేదీల్లో ములుగు మండలం వాజేడులో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు.మంగళవారం సుందరయ్య భవన్‌లో ఆ సంఘం మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షుడు ఆరే రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు సమగ్ర శాసన చట్టం కోసం ఉద్యమించాలన్నారు. సమాజంలో నూటికి 70 శాతంగా ఉన్న కూలీలకు కనీసం తినడానికి తిండి..ఉండడానికి ఇండ్లు,వైద్యం అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న కాలంలో కూలీలందరకు కనీస వేతనాల అమలు, ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం ఉద్యమించాలని కోరారు.సాగర్ ఎడమ కాల్వ కింద పనుల్లేక కూలీలు వలసలు పోతున్నారని, వెంటనే అక్కడి ఉపాధిపనులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం మండల కార్యదర్శి సోమపంగుజానయ్య, మండల కమిటీ సభ్యులు కిన్నెర వెంకన్న, గుండుకర్నాకర్, లంజపల్లి వెంకయ్య, బచ్చలకూర సుధాకర్, ఆర్.లింగయ్య, పాల్గొన్నారు.



చెల్లించిన డబ్బులకు లెక్కచూపాల్సిందే

- **డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్**

నవతెలంగాణ-చివ్వెంల

ఉపాధిహామీలోచట్టంలో చెల్లించిన ప్రతి రూపాయకు లెక్క చూపించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీచట్టం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 31గ్రామ పంచాయతీలకు గాను 14 గ్రామపంచాయతీలకు సంబంధించిన ఉపాధి హామీ చట్టంలో జరిగిన లోటుపాట్లను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్, లచ్చీరాంనాయక్, ఎస్ఆర్పీ రమేష్, హెచ్ఆర్ ప్రవీణ్, ఎంపీడీఓ లక్ష్మీ, విజిలెన్స్ అధికారి ఆశా, ఎంపీఓ గోపి,ఏపీఓ నాగయ్య పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి వేడుకలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. గణపతి మండపాల వద్ద ప్రత్యేక అలంకరణ చేసి మండపంలో ఉత్సవ కమిటీ సభ్యులు గణనాథున్ని ఘనంగా ప్రతిష్ఠించారు.తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరుమలగిరి పట్టణ ప్రజలను ఆ విగ్నేశ్వరుడు అన్ని విఘ్నాలు



తొలగించి ప్రతి ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని, అలాగే తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ సారథ్యంలో సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం అనేక రకాలుగా అభివృద్ధి చెందుతూ అన్ని రంగాలలో ముందుకు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సోమనర్సయ్య కుటుంబ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పీఏసీఎస్‌చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, కందుకూరు లక్ష్మయ్య, తునికిపాటి రాంబాబు,కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ భాస్కర్, కమిటీ సభ్యులు, అనగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సంక్షేమపథకాలు అమలు

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గంలో పకడ్బందీగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునగాల మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 80 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరా యి. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మునగాల మండలఅధ్యక్షులు తొగరు రమేష్, మాజీ జెడ్పీటీసీ కోలా ఉపేందర్, సర్పంచ్ సంజీవ, మాజీ సర్పంచ్ లాక్యానాయక్, గ్రామశాఖఅధ్యక్షులు చిర్రసైదులు, గట్టుఉపేందర్, కోలాఆంజనేయులు,దేశగానినాగమ్మ యాదగిరి, యల్లారెడ్డి, ఎంకన్న, మౌనిక,నాయకులు గోపిపాల్గొన్నారు.



సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్‌రెడ్డి,మన్నా చర్చ్ పాస్టర్ సామ్యేల్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మన్నాచర్చ్ ప్రాంగణంలో కామినేని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. శారీరక శ్రమవల్ల కొంత ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయాలన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న కామినేని యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.



22న మహాధర్నాను జయప్రదం చేయండి

- **కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మడ్డిఅంజిబాబు**

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 తేదీన ఉదయం 10 గంటలకు ఇందిరాపార్కు దగ్గర జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని గీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కోరారు.మంగళవారం మండలంలోని దాచారం, తుమ్మలపెన్ పహాడ్, కోటపాడు, కొత్తగూడెం, మిడతనపల్లి , ఏపూరు, రామన్నగూడెం, పాతర్లపాడు ఎక్స్‌రోడ్డు గ్రామంలో పర్యటించారు.మహాధర్నా జయప్రదం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయన్నారు.తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు చనిపోవడం కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతున్నాయని పేర్కొన్నారు. గీత కార్మికులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, బైక్‌లు ఇవ్వాలని కోరారు.వృత్తిదారులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు అబ్బగానిభిక్షం,ఉయ్యాల నాగేష్, జెర్రిపోతుల కృష్ణ, బట్టిపల్లి నాగమల్లయ్య, తండ రమేష్, బోడ సైదులు, ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షు కార్యదర్శులు నోముల వెంకన్న ,బెల్లంకొండ ఇస్తారి, గీత కార్మిక సంఘం నాయకులు బొమ్మగాని వెంకన్న, బూర రామస్వామి, చౌగాని భిక్షం, చౌగానిసైదులు, బొమ్మగాని భద్రయ్య, కాట్ల వెంకన్న,ఎరగాని జగ్గయ్య, బెల్లంకొండ మాణిక్యం, తండ చంద్రయ్య, పులుసు వీరయ్య, పులుసు అంజయ్య, గడ్డం అంజయ్య, ఎరగాని ఉపేందర్, అంజయ్య, పులుసునర్సయ్య,ఎరగాని మల్లయ్య, మడ్డి పరమేష్, బత్తిని రామయ్య, ఎరగాని లింగయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మండాది రామస్వామి, మద్దెల సైదులు, గురజాల వెంకన్న, జాలమల్లయ్య, కాసాని సత్యం, పులుసు పుల్లయ్య, రాచకొండ ఉప్పలయ్య ,పిట్టల సంతు, పెట్టాల లింగయ్య,వెంకన్న పాల్గొన్నారు.

మోతె: ఈనెల 22న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు.నామవరం, రాఘవపురం, రాఘవపురం ఎక్స్ రోడ్డు ,ఇవాళపురం, కరక్కాయలగూడెం, అన్నారుగూడెం, రావిపాడు,బుర్కచర్ల, సిరికొండ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ పోస్టర్లను అంటించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెర్రిపోతుల కృష్ణ,జిల్లా సహాయ కార్యదర్శి టి.రమేశ్, జిల్లాకమిటీ సభ్యులు నోముల వెంకన్న ,మండల ప్రధానకార్యదర్శి బట్టిపల్లి నాగమల్లయ్య, సోమగాని మల్లయ్య, మామిడి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు కొంపెల్లి వెంకన్న, నాయకులు దుశ్చర్ల ప్రకాశం, గుణగంటిభాస్కర్,టి.యాదగిరి, రావర్తి పుల్లయ్య, చిత్తలూరుఅంజయ్య, బత్తినిబుచ్చయ్య, బత్తినిలవకుశ,దుశ్చర్ల వెంకన్న, జలగం తిరుపతయ్య, బూడిదలింగయ్య, బూడిద సాయిలు, మండవ శ్రీను, కోలధనమ్మ, కోలలక్ష్మమ్మ, కోల ఉపేందర్, కోల లింగయ్య, దుర్గయ్య, గోపగాని రమేష్, కలగాని శ్రీను, మొక్క ఉప్పలయ్య, గోదల నారాయణ పాల్గొన్నారు.



ఆత్మకూరుఎస్‌లో..

విద్యుత్ సమస్యతో రైతులకు తప్పని ఇబ్బందులు

- **పంట పొలాలు ఎండిపోతున్నాయంటూ ఆందోళన**
- **పట్టించుకోని అధికారులు**

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో రైతులు విద్యుత్ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలో రైతులు బోర్లు బావుల కింద వరి పంట వేశారు.విద్యుత్ సమస్యతో విద్యుత్ లేక పంటలు ఎండిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ 24 గంటలు ఇస్తేనే బోరు పోస్తేనే నీరు సరిపోతుందని రైతులు పేర్కొంటున్నారు.ఒకరోజులో రెండు గంటలు ఇస్తున్నారని మరలా విద్యుత్ ఆఫ్ అవుతుందని..అసలు ఎప్పుడు సరఫరా చేస్తున్నారో..చేయడం లేదో..తెలియని పరిస్థితి నెలకొన్నదని వాపోతున్నారు.ఈవిషయమై లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో వరి పంట ఎండిపోతుందని పేర్కొంటున్నారు.వర్షాలు లేక ఎడమ కాల్వ కింద సాగు చేసిన పంటలు దాదాపుగా ఎండిపోతున్నాయని బోర్లు, బావుల కింద వేసిన పంటలు అయినా కాపాడుకుందామంటే విద్యుత్ సమస్యతో అవి కూడా చేతికి పంట అందే పరిస్థితి లేదని తెలుపుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రతిపాదికన అధికలోడ్ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను మార్చి వేసి రైతుల వరిపొలాలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రెండ్రోజుల్లో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తా
విద్యుత్ ఏఈ- శ్రీనివాస్

రైతులు పడుతున్న సమస్య నా దృష్టికి వచ్చింది. రైతులు గతంలో కన్నా ఎక్కువ మోటార్లను ఉపయోగిస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరిగి అధిక లోడ్ పడడంతో ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాల్సి ఉంది.దీనికి ఖర్చవుతుంది.రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా.

ఇంటి స్థలాలివ్వకపోతే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తాం



నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ 8 ఏండ్లుగా ఉద్యమిస్తున్నా పట్టించుకోని ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ హెచ్చరించారు. పట్టణకేంద్రంలో పేదలకు ప్రభుత్వ భూమిని పంచాలని కోరుతూ జాతీయ రహదారిపై మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిల్వ నీడలేని నిరుపేదలు ప్రభుత్వ భూములలో వేస్తే 11 మందిపై కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు.ప్రభుత్వ భూములపై పేదలకు హక్కుంటుందని రాజ్యాంగంలోనే ఉన్నదన్నారు.నేరేడుచర్ల పట్టణంలో 243,244 సర్వే నెంబర్లలో ప్రభుత్వ స్థలం ఉన్నదని, ఇల్లు లేని నిరుపేదలకు తలా 100 గజాలైన ఇవ్వాలని కోరుతూ నెలరోజుల కింద ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని కలువగా సమస్యను సమస్య పరిష్కరించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, ఇంతవరకు ఆ హామీ అమలు కాలేదన్నారు.ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా దోచుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్రఅఖిల్, జిల్లా నాయకులు ల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న, నాయకులు పళ్లన్న పావని, హుస్సేన్, కర్నాకర్, మరియమ్మ, మాలాంబి, ఫాతిమా, సత్యక్క,కొమరయ్య, రమల నర్సమ్మ, ఆటో యూనియన్ జిల్లా కరీంనగర్ గోగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టసభలో పెట్టాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టసభల్లో పెట్టి ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని ఐఎంఏ మాజీ అధ్యక్షుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో స్థానిక పురపాలక సంఘం కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 11వ రోజు చేరాయి.దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. సామాజిక ఉద్యమాల నాయకుడు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల నుండి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు.సమాజంలో దళితుల కోసం, బడుగు, బలహీన వర్గాల, ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం అహర్నిశలు ఉద్యమిస్తున్నారని తెలిపారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు సమాజంలోని బడుగు, బలహీనవర్గాలందరికీ అందాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుతాటిపాముల నవీన్‌మాదిగ,సూర్యాపేట పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న, ఎంఆర్‌పీఎస్,ఎంఎస్పీ జాతీయ సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు, సూర్యాపేట పట్టణ ఎమ్మెస్పీ ఇన్‌చార్జి డైద వెంకన్నసూర్యాపేట ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి దాసరి వెంకన్న, చెరుకుపల్లి అర్జున్,మిద్దె శ్రవణ్‌కుమార్,బైండ్ల సంఘం యూత్ నాయకులు చిలక మహేష్, గ్యార కనకయ్య, మిద్దె నాగయ్య , చింత వినయ్‌బాబు కొండేటిగోపి,గోల్కొండ లింగన్న, మచ్చ శ్రీను, మారపల్లి సావిత్ర,పంతం నర్సయ్య, ప్రమోద్, గద్దలనవీన్, కొరిపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి కోరారు.ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారానికి 11వ రోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,రాష్ట్ర నాయకులు యర్ర వీరస్వామి,ఇన్‌చార్జి సతీష్, రాజు, జానకిరాములు, జాని, సతీష్, బోస్క గంగాధర్, మహిందర్, ప్రసాద్, చింటు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

న్యాయవాదులపై దాడులు అమానుషం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

న్యాయవాదులపై దాడులు అమానుషమని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా న్యాయవాదులు నిరసన తెలిపారు.ఇటీవల న్యాయవాది మంద్ర మల్లయ్య,ఆయన భార్య నాగమణిపై భౌతికంగా దాడులు చేస్తూ నాగమణి వస్త్రాలను చించి వేసి భౌతికంగా దాడి చేయడాన్ని ఖండించారు.కేసులు ఏమైనా ఉన్నట్టయితే చట్టపరంగా కోర్టులో పరిష్కారం చేసుకోవాలే తప్ప దాడులు చేయడం దుర్మార్గమన్నారు.దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా అదనపు న్యాయమూర్తి రాజగోపాల్‌కు, సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్‌కు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌కు వినతి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వట్టికూటి అంజయ్య ,రాఘవరావు, మీసాల అంజయ్య,కొట్టు సురేష్, ఉదారియాదగిరి,ఎస్‌కె.లతీఫ్, గోపినాథ్, వీరవంశీ,డి.నారాయణరెడ్డి, రమణారెడ్డి, రామలక్ష్మారెడ్డి,కోటిరెడ్డి, అదానేసాబ్, తదితరులు పాల్గొన్నారు.





వాడవాడనా గణపతి ఉత్సవాలు

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వాడవాడన్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు.సోమవారం జరిగిన ఉత్సవాల్లో వినాయకునికి వివిధ రకాల పుష్పాలతో పండ్లతో ఫలహారాలతో వినాయకుని పూజించారు.ఈ కార్యక్రమంలో బత్తిని క్రాంతికుమార్, బట్టిపల్లి రామకృష్ణ, దుశ్చర్ల సతీష్, బట్టిపల్లి త్రివేణి, రాజేశ్వరి, బత్తినిపద్మ, బట్టిపల్లి పూలమ్మ, తిరుపతమ్మ, దుశ్చర్ల సంధ్య, బత్తిని కిరణ్‌కుమార్,దుశ్చర్ల శివ పాల్గొన్నారు.



సూర్యాపేటలో భూకబ్జా ముఠాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలో కొనసాగుతున్న భూ కబ్జా ముఠాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మార్జున్ కోరారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఒకవైపు బీఆర్ఎస్ నాయకుడు, మంత్రి అనుచరుడు వట్టెజానయ్యయాదవ్ భూ ఆక్రమణలకు వ్యతిరేకంగా భూ బాధితులు రోడ్డు మీదికెక్కితే మరొకబీఆర్ఎస్ నాయకుడు, మంత్రి అనుచర బృందం బాధితులకు సహాయం చేస్తామంటూ బేరాలు చేసుకుంటూ కొత్త దందాకు తెరలేపాడని ఆరోపించారు.తెలిసో.. తెలియకో జానయ్య వద్ద, అతని బంధువుల వద్ద, అతని అనుచరుల వద్ద భూములు కొనుగోలు చేసిన వారి పైన, కిరాయికి వున్న వారిపై దాడులు చేయడం సరికాదన్నారు.న్యాయవాది తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మల్లయ్యయాదవ్ అంజనాపురికాలనీలో అద్దెకు తీసుకొని నివసిస్తున్న ఇంటి పైకి పదిరోజుల కింద బీఆర్ఎస్ నాయకుడు జేసీబీలు, 50 మంది అనుచరులతో దాడి చేసి ఇంటి కాంపౌండ్ ధ్వంసం చేస్తుండగా మాంద్ర మల్లయ్య ఎందుకు ధ్వంసం చేస్తున్నారని ప్రశ్నించాడన్నారు.కాగా ఈ ఇంటి స్థలం వేరే వాళ్ళదని అందుకనే గోడ కూలుస్తున్నామని చెప్పగా తాము కిరాయికి ఉన్నామని ఏమైనా సమస్యలు ఉంటే ఇంటి ఓనర్ తో మాట్లాడుకోవాలని చెప్పడం జరిగిందని పేర్కొన్నారు.వినాయక చవితి రోజున నజీర్ అనే వ్యక్తి ఆ బీఆర్ఎస్ నాయకుడు వంద మందితో దాడి చేసి ఆ ఇంటి కాంపౌండ్ గోడను కాంపౌండ్ పరిధిలో ఉన్న వస్తువులను ధ్వంసం చేసి అడ్డుకొనుటకు ప్రయత్నించిన మల్లయ్య భార్యపై దాడికి తెగబడ్డారని తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫోన్ చేయగా వారు వచ్చి సమస్యను పరిష్కరించుకోండని సలహా ఇచ్చి వెళ్ళిపోయారన్నారు. అయినా ఆ నాయకుడు తన విధ్వంసం ఆపకుండా విధ్వంసం సృష్టించాడని పోలీస్ లకు దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం విచారకరమన్నారు.ఈ సమావేశంలో జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమేష్,శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి శ్రీనివాస్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్ నాయక్, పట్టణ అధ్యక్షులు బందర్‌నాయక్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఈశ్వర్‌సింగ్ పాల్గొన్నారు.



స్వచ్ఛత హీసేవా పక్షోత్సవాలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని బూర్గులతండాలో స్వచ్ఛత హీ సేవ పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామంలో స్వచ్ఛత హీర్యాలీ నిర్వహించి ప్రజలందరూ స్వచ్ఛత పరిశుభ్రత కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మలోతురోజా నాగునాయక్, ఉపసర్పంచ్ దవలి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, వార్డుసభ్యులు మాలోతు సైదమ్మ గీత, సైదా,బుల్లి,పీక్లా, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, సుజాత పాల్గొన్నారు.

నేడు ఆమరణ నిరాహార దీక్ష

నవతెలంగాణ-తిరుమలగిరి

దళితబంధులో అక్రమాలను నిరసిస్తూ బుధవారం నిర్వహించనున్న ఆమరణ నిరాహార దీక్ష జయప్రదం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షులు మల్లెపాక కృష్ణ కోరారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళిత బంధు ప్రాజెక్టులో కమీషన్‌దారుల చేతిలో మోసపోయిన లబ్దిదారులకు న్యాయం చేయాలన్నారు.బీఆర్ఎస్ నాయకులు చెప్పిన వారికే పరిమితమైన దళిత బంధు పథకం అందుతుందన్నారు.అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్‌యాదవ్, తుంగతుర్తి దందోలు తిరుపతయ్య, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు మల్లెపాక వెంకటేష్, ఉపాధ్యక్షురాలు శోభాబాయ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్సే

నవతెలంగాణ-అర్వపల్లి

తెలంగాణలో తిరిగి కాంగ్రెస్ 75 సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, దానికి నిదర్శనమే తుక్కుగూడ విజయభేరి సభని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు భాషపంగు భాస్కర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాలు ఏ ఆశయం కోసమైతే కొట్లాడాయో ఆశయాన్ని కేసీఆర్ 9ఏండ్లలో పక్కదారి పట్టించారన్నారు.ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా, వైన్ మాఫియాతో దోపిడి చేస్తున్నారన్నారు.దోచుకున్న దాన్ని దాచుకోవడానికి తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు.సోనియమ్మ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలు హామీలు కర్నాటక రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని, ఆ హామీలే కాంగ్రెస్‌ను గెలిపిస్తామన్నారు. విజయభేరీ సభను విజయవంతం చేసిన తుంగతుర్తి నియోజకవర్గ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో రెహమాన్ అలీ,అనుదీప్,రాజు,నాయక్, విప్లవ్, విజయ్ పాల్గొన్నారు.

పిల్లల కోసం ప్రత్యేక నిఘా విభాగం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ - భువనగిరిరూరల్

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో, వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పిల్లల కోసం 'ప్రత్యేక నిఘా విభాగం' ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం ఆయన జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనేకమంది పిల్లలు బడికి వెళ్ళకుండా బిక్షాటన చేస్తూన్నారన్నారు. బాల కార్మికులుగా మారుతూ, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

అంగన్వాడి కేంద్రంలోని ఉద్యోగులు సమ్మెలో ఉండగా అంగన్వాడి కేంద్రాల్లో ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని జిల్లా సంక్షేమ శాఖ, మహిళా శిశు వికలాంగుల శాఖ వయోవృద్ధుల శాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కలెక్టర్ అనుమతితో భువనగిరి జిల్లాలో ఆలేరు భువనగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి సెప్టెంబర్ 11వ తేదీ న 284 అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు సమ్మెలో పాల్గొన్నట్లు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, మెప్మా మున్సిపల్ శాఖ, విద్యాశాఖ, ఐసిపిఎస్, జిల్లా మహిళా సాధికారిక సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సహకారంతో పోషకాహారము ఐసిడి సేవలు అందించాలని కోరారు.

నర్సింహ ఆశయాలను సాధిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



గుండు నర్సింహ ఆశయాలను పార్టీ కొనసాగిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామంలో నిర్వహించిన గుండు నర్సింహ ద్వితీయ వర్థంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నర్సింహ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారన్నారు.చిన్నతనం నుంచి పార్టీలో ఏ బాధ్యత అప్పజెప్పిన చేసేవారన్నారు.ప్రజల సమస్యల పైన అనునిత్యం పోరాటం చేయడంలో ముందుండేవారన్నారు. అంతకుముందు ఆయన స్మారక స్థూపం వద్ద జెండా ఇరగవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు గుండు జంగయ్య,ఉప్పల పెల్లి బాలక్రిష్ణ,గుండు లింగస్వామి,నాయకులు సుర్వి రామాంజయ్యా,గుండు ఐలయ్య, లింగయ్య, లింగన్న, సుధాకర్, రామకృష్ణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకిస్తే

ఎమ్మెల్యేలు ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

- డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి

మందుల విప్లవ్ కుమార్

నవతెలంగాణ -వలిగొండ రూరల్



బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆ పార్టీ కార్యకర్తలకే కేటాయిస్తే ఎమ్మెల్యేలు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని డీవైఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి మందుల విప్లవ్ కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం గోకారం గ్రామంలో నిర్వహించిన సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళలో మళ్లీ గెలవాలని బీఆర్ఎస్ సంక్షేమ పథకాల అమల్లో తీవ్ర పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నదన్నారు. ఆ పార్టీ కార్యకర్తలకే దళిత బంధు,గృహలక్ష్మి పథకాలను అందిస్తున్నారన్నారు. ఈ మధ్య కాలంలోబీ ఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే ఈ పథకాలను అమలు చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగంగా చెప్పడం సరైంది కాదన్నారు. ఈ విధంగా చేస్తే వచ్చే ఎన్నికలలో ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. సంక్షేమ పథకాలు అమలు అనేది అర్హులను బట్టి చేయాలి కానీ పార్టీలను బట్టి కాదన్నారు. ఈ విధంగా చేస్తే అర్హులు కాకుండా అనర్హులు సంక్షేమ పథకాలు పొందే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, నాయకులు తుర్కపల్లి సురేందర్,పబ్బు నారాయణ, శాఖ కార్యదర్శి కవిడే సురేష్,దేశపాక బాబు, సిరిపంగి శ్రీరాములు,నారీ రామస్వామి,చెరక వెంకటేశం,నారి జంగయ్య,తోరపునూరు శంకరయ్య, పబ్బు నరసింహ,యాదయ్య యాదగిరి, తందార పెల్లి గోపాల్ ఆవనగంటి గణేష్,చెర్కలింగస్వామి, శ్రీను,పబ్బు శ్రీకాంత్,తోరపునరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలు తొలిగి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి

సునీతమహేందర్‌రెడ్డి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



గణనాధుని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి, నియోజకవర్గం లోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని , రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం వినాయక చవితి పురస్కరించుకొని ప్రభుత్వ విప్పు,ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగిడి. మహేందర్ రెడ్డి, సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శి లు, ఎండి.జహంగీర్, గోదా శ్రీరాములు, ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్, కుడుదల. నగేష్, బూడిద బిక్షమయ్యగౌడ్, టి పీసీసీ రాష్ట్ర కార్యదర్శి లు జనగాం.ఉపేందర్ రెడ్డి ,బీర్ల. ఐలయ్య, కల్లూరి,రామచంద్రారెడ్డి, బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు పాపన్నగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ- రామన్నపేట

ఈనెల 20న సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పరిటాల (కప్పల) రవి తెలిపారు. మండల కేంద్రంలో ఆయనవిలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులుగా నన్ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ నియామక పత్రం అందజేశారన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్ అధ్వర్యంలో సంఘం నిర్మితమౌతున్న వివిధ జిల్లాల కమిటీల ఏర్పాటు చేస్తున్నారన్నారు.నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు విరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గనగాని(కలర్) సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగొని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుషరాం గౌడ్, బుర్ర పరుశరాం గౌడ్, మంద వెంకన్న గౌడ్ లకి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కల్లూరు శివకుమార్ గౌడ్, విరమల్ల పరుశరాం గౌడ్, శ్రీను, కల్లూరు మహేష్ గౌడ్, తండు వెంకన్న గౌడ్, బాలగొని బాల నర్సింహా గౌడ్ ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన 8 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల.నరేందర్ రెడ్డి, ఆర్ ఐ సత్యనారాయణ రెడ్డి, సోమయ్య , తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు గ్రామాల నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు ఆ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కాంగ్రెస్ నాయకులకు జిల్లా నాయకులకు గ్రామ శాఖ అధ్యక్షులకు, సర్పంచ్లకు, ఎంపీటీసీలకు, యువజన కాంగ్రెస్, బిసి సెల్, ఎస్సీ సెల్ , మైనార్టీ సెల్ , ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, డిసిసి జనరల్ సెక్రెటరీ నుచ్చు నాగయ్య యాదవ్, ఓబీసీ మండల అధ్యక్షుడు మచ్చ నరసింహ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షానూర్ బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూమిడేల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని అరూర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సర్పంచి చిట్టేడి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వేముల ఎట్టయ్య,వేముల అనిల్ బండారి నరసింహారెడ్డి,కొడితల నాగరాజు,మర్రి వెంకటేశం,డైరెక్టర్ ఆవుల స్వామి,పోలపాక చమ్మయ్య, కళ్లెం బాల శంకర్,ఆవుల సత్యనారాయణ, అంజయ్య భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్ర యూనియన్ సమావేశం

నవతెలంగాణ - భువనగిరి

అశోక్ మిత్ర యూనియన్ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య యూనియన్ అధ్యక్షులు వరలక్ష్మి మాట్లాడుతూ పశుమిత్రులుగా పని చేసే వారందరికీ ప్రతిరోజు పని కల్పించాలన్నారు .పశు మిత్రుల సమస్యలపై మండల వైద్యాధికారికి వినతి పత్రము ఈ నెల 24న అందజేయాలని తీర్మానించారు. ఈ సమావేశానికి హాజరైన కమిటీ సభ్యులు బి కవిత, జి అనిత, బి సరిత, బి కవిత, కే లలిత, యు నిర్మల, సిహెచ్ రామానుజమ్మ పి రేణుక, సుగుణ పాల్గొన్నారు.

కవిత కృషివల్లే మహిళా బిల్లు సాకారం

నవతెలంగాణ -వలిగొండ రూరల్

చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీ గడ్డ మీద ఉద్యమం చేసిన కవిత వల్లనే ఈరోజు కేంద్రం ప్రభుత్వం దిగొచ్చి ఈ బిల్ తీసుకొచ్చిందని కేర్చిపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు అన్నారు. మంగళవారం నూతన పార్లమెంట్ భవనం లో మహిళా బిల్ ప్రవేశ పెట్టినందుకు ఎమ్మెల్సీ కవిత ను కలసి ఆమెకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 406వ రోజుకు చేరింది. ఈ దీక్షకి సర్పంచ్ మాజీ సర్పంచ్ గుర్రం సిద్ధిరాములు, చల్లూరి చిన్నపోశయ్య , కలకుంట్ల కొమురయ్య, బల్లనరహరి, సామల భాస్కర్, మారబోయిన సోమయ్య, గణపురంశ్రీకాంత్, బండారి రాజు , కటకం నగేష్, బందెలయదగిరి ఎలగందుల శ్రీనివాస్, గణపురం నర్సింహులు,బత్తేం మధు, లెల్లెపాటి పాపి రెడ్డి, ఆడెపు శ్రీశైలం, మద్దతు తెలిపారు.

జాతీయ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఈనెల 22న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే అఖిల భారత చేనేత కార్మికుల జాతీయ సదస్సును జయప్రద చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చెన్న రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగాన్ని రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం వివక్షతో జీఎస్టీ విధించి చేనేత రంగాన్ని చావు దెబ్బ తీస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ఉన్న జాతీయ చేనేత బోర్డును రద్దు చేసి చేనేత గొంతు నొక్కిందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి

మల్లేశం

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న 9వ రోజు అంగన్వాడీలు బతుకమ్మలతో ఆటలు ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు గ్రాట్యుటీ అమలు చేయాలని తీర్పునిచ్చిందన్నారు. తక్షణమే ఇచ్చిన తీర్పు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని బేఖారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు స్థానిక ప్రీమియర్ ఎక్స్ ప్లోసివ్స్ యూనియన్ సీఐటీయూ తరుపున మద్దతు తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బురు సత్యనారాయణ, ప్రీమియర్ యూనియన్ కార్యదర్శి పుప్పాల గణేష్, నాయకులు నగేష్, వెంకటేష్ మద్దతు తెలియజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు శోభ, నాయకురాలు గుడ్ల సునీత, కుసుమ కళ్యాణి, రమాదేవి, సరిత, సునీత, లలిత, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టరూరల్



ఆలేరుటౌన్

ఆలేరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ కోరారు. మంగళవారం పట్టణకేంద్రంలోని చౌరస్తాలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. రైల్వే గేట్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం దీక్షా కేంద్రం వరకు బోనాలు ఎత్తుకొని ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. సోమవారం చవితి పండగ సందర్భంగా చిన్నారులతో కలిసి దీక్షా శిబిరం వద్ద గణనాధుని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, ఎంఏ. ఇక్బాల్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, జూకంటి. పౌలు రైతు సంఘం నాయకులు ఘనగాని.మల్లేశం, అంగన్వాడీ టీచర్లు గంగుల రామ, లక్ష్మి, మంజుల, శారద, సంపూర్ణ , ఉపేంద్ర , సరిత ,లక్ష్మి , విజయ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు 9వ రోజు సమ్మె సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య సిఐటియు నాయకులు గడ్డమీది నరసింహ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి శ్యామల పి సునీత స్వరూప కే సుజిత లావణ్య రజిని భాగ్య స్వప్న క్రాంతి జ్ఞానేశ్వరి పరమేశ్వరి బాలమణి రమ్య అనిత తదితరులు పాల్గొన్నారు



తుర్కపల్లి



రామన్నపేట

చౌటుప్పల్‌రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు అంగన్వాడీ కార్మికుల ధర్నా మంగళవారంతో తొమ్మిది రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రామన్నపేట : అంగన్ వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని అంగన్ వాడీ టీచర్, హెల్పర్స్ మండల గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు కోరారు. మండల కేంద్రంలో అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం బోనాలతో ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు వేముల సైదులు, గంటెపాక శివ కుమార్, ఆ యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు బాదే మంజుల, గట్టు లళిత, నాయకురాలు సమత, స్వరూప, బద్రున్నిసబేగం, కవిత, శోభ, వసంత, సుశీల, అనిత, నాగమణి, ధనమ్మ, పూలమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట:అంగన్వాడీ టీచర్లు ,సహాయకులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆందోళన 9వ రోజుకి చేరిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన దీక్ష శిబిరానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు సప్న అంగన్వాడీ నేతలు భాగ్యలక్ష్మి, భూలక్ష్మి, బాలలక్ష్మి, శోభ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులు పంపిణీ

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో వినాయక చవితిని పురస్కరించుకొని నర్సిరెడ్డి స్మారక ట్రస్టు-వైఆర్‌పీ ఫౌండేషన్ సౌజన్యంతో డీవైఎఫ్ఐ , ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పుట్టపాక లో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతనం రక్తదానం,విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి ప్రధానం,సంక్రాంతి ముగ్గుల పోటీలు లాంటి కార్య్రమాలు చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిట్ట రాములు,సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు శివశెట్టి లాలయ్య, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దొంతగాని అమరేందర్,వార్డ్ మెంబర్ పిట్ట రామచంద్రం, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ నాయకులు కర్నాటి నరేష్,జోకు మహేష్,శివశంకరాచారి, వంగూరి సాయి కృష్ణ,నడికుడి నాగరాజు, వెంకటేశ్వర్లు,గాజుల మహేష్,కుర్రి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌ది జాతీయ విధానమా..ఓట్ల రాజకీయమా..?'

నవతెలంగాణ-మోత్కూర్

కాంగ్రెస్ రోజురోజుకు దిగజారుడు రాజకీయం చేస్తుందని, జాతీయ పార్టీకి జాతీయ విధానమే ఉంటుంది కానీ ఓట్ల కోసం దిగజారి రాజకీయం చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మర్రి అనిల్ కుమార్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఓట్ల కోసమే దిగజారి కేవలం తెలంగాణలోనే మానిఫెస్టోను విడుదల చేసిందని, ఈ మానిఫెస్టో దేశానికి వర్తిస్తుందా లేక ఒక తెలంగాణకేనా అని ప్రశ్నించారు. అమలు కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తే చైతన్యం కలిగిన తెలంగాణ ప్రజలు అంత అలవోకగా మోసపోరని, మోసం చేయాలని చూస్తే రాజకీయ సమాధి కడతారని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ పథకాలు అమ్ముతున్నాయని, అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని, ప్రజలు జూటా మాటలను తిప్పికొట్టి మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కడతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల ప్రభాకర్, బోడ శ్రీను, రఘువర్ధన్ రావు , గుంటి దేవా , కూసంపల్లి నర్సింహ, ఎం.సోమయ్య గుంటి ఆనందం పాల్గొన్నారు.

ఘనంగా వినాయకచవితి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో సోమవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మెన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, గ్రంథాలయ చైర్మెన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీషపరమేశ్, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఉడుగు రమేశ్‌గౌడ్, బొడిగె బాలకృష్ణ, చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఎంఎస్.గౌడ్, తొర్పునూరి బాబు పాల్గొన్నారు.

రాణిరుద్రమ మహిళాకమిటీ ఆధ్వర్యంలోః చౌటుప్పల్‌పట్టణకేంద్రంలోని విద్యానగర్‌లో రాణి రుద్రమ మహిళా కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు నిర్వహించారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షురాలు పోలోజు శ్రీలత, ఉష, పద్మ, రమ్య, ఝాన్సీ, రమణ, మంగమ్మ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో మార్కెట్ వైస్ చైర్మెన్ పోరెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్, వస్పరి. శంకరయ్య లబ్దిదారులకు గొర్లను పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపర్ల సంఘం డైరెక్టర్ నరసింహులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్, సిహెచ్ చంద్రకళ మురహరి, ఎ ఎం సి డైరెక్టర్, వెంకటేష్ పాల్గొన్నారు .



కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. తొమ్మిది రోజులుగా అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమ్మె కొనసాగుతున్న, పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంగన్వాడీల ధర్నాలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీలో సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు రాజులేని పోరాటం నిర్వహించాలన్నారు. అంగన్వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు రాచకొండ క్రిష్ణ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల పెల్లి బాలక్రిష్ణ, నిరూప, సుజాత, వసంత , సరోజ, జ్యోతి, శేషమ్మ, జమ్మత, రాజేశ్వరి, జ్యోతి, సుజాత, విజయలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి మధ్యాహ్న భోజన వంట కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనం ప్రభుత్వం చెల్లించకపోవడం వల్లనే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రేపటి ఉండి జరగనున్న నిరవదిక సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వంట కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి గారు 2022 ఫిబ్రవరిలో ప్రకటించిన పెంచిన వేతనాలు ఇప్పటికీ విడుదల చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. వంట బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు రావడం లేదని, పెంచిన వేతనాలు జీఓ విడుదల చేసిన నాటి నుండి బకాయిలతో సహా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు ముంతాజ్ బేగం, జిన్న కృష్ణ, సంధ్యా లక్ష్మీ, నిర్మల, సువర్ణ, స్వరూప, అనసూర్య, సునీత లు పాల్గొన్నారు.

19వ రోజు కొనసాగిన దీక్షలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

విద్యాశాఖలో భాగంగా సమగ్రా శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 19వ రోజుకు చేరుకున్నాయి. కలెక్టర్ కార్యాలయం సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేక రాసి ప్రదర్శిస్తూ కలెక్టర్ కార్యాలయం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శులు దొమ్మాట భాస్కర్16ఏండ్లుగా విద్యా శాఖలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురయ్యారని, ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా కమిటీ నాయకులు శ్రావణ్, రవి, స్వామి, ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్ , కవిత, చైతన్య, బసవలింగం చందర్ భాస్కర్, వెంకట్ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు ప్రజాస్వామికమని, టీడీపీ మండల అధ్యక్షులు మల్ రెడ్డి సాంబీ రెడ్డి మంగళవారం తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబును బే షరతుగా విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు రాచర్ల నరసింహులు, వడేమాన్. వెంకటేశు , భోగ .సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

నిర్నేములలో పశువైద్య శిబిరం



నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని నీర్నేముల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ(ఓఎల్డిపి) ఆధ్వర్యంలో మంగళవారం పశువులకు గర్భకోశవ్యాధి నివారణ క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత, వైస్ ఎంఎంపీపీ నాగటి ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 112 పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఎ, ఏడి డా. పాశం శ్రీనివాసరెడ్డి, రామన్నపేట ఏరియా పశువైద్యశాల ఏడి డా. సంజీవ్ రావు, మండల పశువైద్యులు డా. ఎం శ్రీధర్ రెడ్డి, డా. శాంతి బాబు, పశువైద్య సిబ్బంది యాదయ్య, శ్రీనివాస్, నరేష్, భాను, రాజేందర్, గోపాలమిత్రులు సురేష్, నర్సింహ, మల్లేష్, ముత్తయ్య పాలసంఘం చైర్మన్ బెట్టి వరమ్మ యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- 9 రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె
- జూలకంట,.ప్రజాసంఘాలు మద్దతు



నవతెలంగాణ -మిర్యాలగూడ

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 9వ రోజు చేరుకుంది. అంగన్వాడీల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల చే ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీలు సమ్మె చేయాలని కోరారు దానికి తమ వంతు మద్దతు పూర్తిగా ఉంటుందన్నారు. అంగన్వాడీలు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని చెప్పారు. అంగన్వాడిలో న్యాయమైన డిమాండ్ ను వెంటనే నెరవేర్చాలన్నారు. అంగన్వాడీల అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అధికారులు దౌర్జన్యాలు ఆపాలని ప్రభుత్వ నిరంకుశ వైఖరి విడనాడాలని అన్నారు తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉన్నదని వారన్నారు పోరాటంలో ఉన్న సంఘాలను పిలిచి చర్చ జరపాలని వారన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబొయిన వరలక్ష్మి, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రామయ్య మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, ధీరావత్ లింగా నాయక్ జిల్లా యాదగిరి, అంగన్వాడీ టీచర్స్ పార్వతి, ప్రమీల, మల్లేశ్వరి, నిర్మల, అరుణ, రాధాబాయి, రాణి, సిహెచ్ సుజిత, వజ్రమ్మ, కారంపొడి భాగ్యమ్మ వి భవాని, ఎస్ కే సైదాబీ, లక్ష్మమ్మ, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు

మంత్రి క్యాంపు కార్యాలయంలో వైభవంగా గణేష్ చతుర్థి



నవతెలంగాణ-సూర్యాపేట

వినాయక చవితి వేడుకలను సోమవారం స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి మంత్రి జగదీశ్‌రెడ్డి-సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు సుఖశాంతులను అందించాలని, సూర్యాపేట ప్రగతి ప్రస్థానానికి విఘ్నాలు రాకుండా చూడాలని విఘ్నేశున్ని ఈ సందర్భంగా మంత్రి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి గుంటకండ్ల చంద్రారెడ్డి, కుమారుడు వేమన్‌రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తిలింగయ్య, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైర్.వెంకటేశ్వర్లు, ఎంపీపీ నెమ్మాది భిక్షం,ఉప్పల ఆనంద్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రౌతు నర్సింహారావు, పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులుయాదవ్, మాజీ చైర్మెన్ మద్ది శ్రీనివాస్‌యాదవ్, ఈదుల యాదగిరి ముదిరాజ్,బీఆర్ఎస్వీ నేతలు ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, అనంతుల విజయ్, యలక హరీష్‌రెడ్డి, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

నైజాం రజాకార్లను తరిమి కొట్టిన ఘనత, తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టుల దేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆలేరు పట్టణంలోని ఏసి రెడ్డి భవనం ముందున్న అమరవీరుల స్తూపం వద్ద, మండలంలోని కొలనుపాక గ్రామంలో అమరవీరుల స్థూపాల వద్ద , ఆదివారం రాత్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏసి రెడ్డి నరసింహారెడ్డి , అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ పోరటాలలో అజరామరంగా నిస్తుందని ,సాయుధ పోరాటం ద్వారా నిజాం రాజ్యాన్ని నేలమట్టం చేయడమే కాకుండా, ఆరున్నర లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిందన్నారు. నిజాం నవాబు పేరు చెప్పుకొని పేద ప్రజలపై అరాచకాలు చేస్తున్న ఇసునూరి రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి , ప్రతాపరెడ్డి, కిషన్ రావు, రాపాక రామచంద్రారెడ్డి లాంటి భూస్వామ్య పెత్తందారులను అంతమొందించి, వెట్టిచాకిరిని నిర్మూలించిన ఘనత తెలంగాణ సాయుధ పోరాటానికి దక్కుతుందన్నారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆరుట్ల. కమలాదేవి, ఆరుట్ల. రామచంద్రారెడ్డి, రావి. నారాయణరెడ్డి , షేక్. బందగి, షోయబుల్లా ఖాన్, భీమ్ రెడ్డి, నరసింహారెడ్డి ,మల్లు. స్వరాజ్యం, బద్దం. ఎల్లారెడ్డి, ఏసి రెడ్డి .నర్సింహారెడ్డి , దుంపల. మల్లారెడ్డి , కాచం. కృష్ణమూర్తి , నరసింహులు, లాంటి ఎందరో కమ్యూనిస్టు పోరాట యోధులు న్యాయకత్వం వహించిన సాయుధ పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని పేర్కొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రమేయం లేని ,ఆర్ఎస్ఎస్ అనుబంధ సంఘాల పోరాటం సాగుతున్నప్పుడు, కనీసం మద్దతు తెలిపినట్టు అన వాళ్ళు లేవన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని రెండు మతాల మధ్య పోరాటంగా చూయించే సిగ్గుమాలిన పని మానుకోవాలని అన్నారు.అనంతరం కొలనుపాక గ్రామం వరకు ప్రదర్శనగా వెళ్లి గ్రామంలోని ఆరుట్ల కమలాదేవి, రామచంద్ర రెడ్డి విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు. నరసింహ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాటూరి. బాలరాజు ,కల్లూరి. మల్లేశం, దాసరి.పాండు,జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. ఇక్బాల్ ,మండల కార్యదర్శి దూపటి. వెంకటేష్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం.వెంకటేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం. రాజు, పిఎస్ఎం నాయకులు ముత్యాలు, మాజీ సింగిల్ విండో చైర్మన్, మొరిగాడి.చంద్రశేఖర్, మోరిగాడి. రమేష్, నల్లమాస. తులసయ్య, ఘనగాని. మల్లేశం, సంగి.రాజు , వడ్డేమాన్. బాలరాజు , మిట్ట .శంకరయ్య , భజన. రాజు, డివైఎఫ్ఐ నాయకులు చేన్న .రాజేష్, భువనగిరి. గణేష్ ,వడ్డేమాన్ .విప్లవ్ ,మాదాని. నవీన్ , ఎండి. మతిన్ , మొరిగాడి. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట పట్టణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాలలో ప్రతి మంగళవారం నిర్వహించే వైద్య పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి. వీరారెడ్డి కోరారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, ఇప్పటి వరకు జరిపిన పరీక్షల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరీక్షల కోసం వచ్చిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాల ఏర్పాటుతో మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం చేపట్టిన పరీక్షలను, చికిత్సలను వివరించారు. ఇప్పటి వరకు గుండాల, బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి మంగళవారం పరీక్షలు నిర్వహించబడేవని, గత వారం నుండి జిల్లాలో మరో 4 మహిళా ఆరోగ్య కేంద్రాలు యాదగిరిగుట్ట, వలిగొండ, నారాయణపూర్, పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసమే మహిళా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళా సిబ్బంది, ఆశా సిబ్బందితో ఇంటింటా తిరిగి మహిళలను ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు, గర్భ సంబంధమైన, క్యాన్సర్ సంబంధమైన ఆరోగ్య పరీక్షలు, స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరుగుతుందని, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న పరీక్షలకు సంబంధించి అక్కడే చేస్తారని, అక్కడ లేని పరీక్షలు జిల్లా కేంద్ర ఆసుపత్రిలోని టీ హబ్ తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటరుకు శాంపిల్స్ పంపించడం జరుగుతుందని, కాన్సర్ సంబంధించిన పరీక్షలపై ప్రత్యేక దృషి పెట్టడం జరుగుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు బిపి, షుగర్, సూక్ష్మ పోషకాహార లోపాలపై ఐరన్, కాల్షియం, ఖనిజ లవణాల ఆహార లోపాలపై పరీక్షలు, చికిత్స అందిస్తారని, అలాగే క్యాన్సర్ సంబంధించి ఆరోగ్య కేంద్రాలలో స్క్రీనింగ్ చేస్తారని, నిర్ధారణకు టిహబ్‌కు పంపించినట్టు తెలిపారు. మహిళలకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నందున మహిళలు ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాపారావు, డాక్టర్ వినోద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వంశీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్టోబర్1న ఐలూ జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి



- ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

అక్టోబర్ 1న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం-ప్రజలు జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం చౌటుప్పల్ కోర్టు ముందు సెమినార్‌ను జయప్రదం చేయాలని కరపత్రాలను న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెమినార్ రాజ్యాంగంపై తీవ్రమైన చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ చర్చను అభివృద్ధిపై మళ్లించాల్సిన అవసరం న్యాయవాదుల మీద ఉందన్నారు. మౌలిక సూత్రాలకు ఆదేశిక సూత్రాలు దెబ్బ తగలకుండా ప్రభుత్వం, న్యాయవాదులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆదేశిక సూత్రాల అమలుకు న్యాయవాదులు పూనుకోవాలని కోరారు. రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, పౌర హక్కుల ఉల్లంఘన, పేదరికం, నిరుద్యోగంలాంటి సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సావనీర్ తీయడం జరుగుతుందన్నారు. ఐలు ఆలిండియా అధ్యక్ష, కార్యదర్శులు సెమినార్‌కు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, జిల్లాకమిటీ సభ్యులు జెల్ల రమేశ్, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి, కార్యదర్శి పి.రమేశ్, న్యాయవాదులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, మక్తాల్ నర్సింహా, శ్రీశైలం, మేడి సత్యనారాయణ పాల్గొన్నారు.



మహిళ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

- డీఎంహెచ్ఓ కర్పూరం హర్షవర్ధన్

నూతనకల్: ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే మహిళ ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డీఎంహెచ్ఓ కర్పూరం హర్షవర్ధన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు.పరిసర ప్రాంతాలను ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి, పీహెచ్ఎన్ తారమ్మ, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పోరాట విజయమే మహిళ రిజర్వేషన్ బిల్లు

పెన్‌పహాడ్: మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం బీఆర్ఎస్ పోరాట విజయమేనని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం పట్ల మంగళ వారం ఆమె హర్షం వ్యక్తం చేసి మాట్లాడారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభ మవగానే మహిళా బిల్లును నూతన పార్లమెంట లో ప్రవేశ పెట్టాలని



ప్రధానికి సీఎం కేసీఆర్ లేఖలో కోరడంతో పాటుగా, ఎంతో కాలం నుండి మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న పోరాట ఫలితం, అన్ని పార్టీలను సంఘటితం చేసి ఇటీవల ధర్నా నిర్వహించడం వల్లే ఈ విజయం దక్కిందన్నారు.నాడు ఉద్యమ కాలంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి, నేడు ఢిల్లీ సాక్షిగా ఒక్క తెలంగాణ తెలుగింటి ఆడపడుచుగా మహిళ బిల్లుకై తెలంగాణ జాగృతి నుంచి దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి దేశంలో ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజం కోసం ఆలోచించి, పోరాడే గుణం సీఎం కేసీఆర్ నుండి ఎమ్మెల్సీ కవితకు వచ్చిందని పేర్కొన్నారు.

భూ సమస్య పరిష్కరించాలని నిరసన

ఆలేరుటౌన్ : ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామానికి చెందిన కందటి నరసమ్మ తన భూ సమస్య పరిష్కరించాలని కోరుతూ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తహసీల్దార్ కార్యాలయం నిరసన తెలిపారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం ...భర్త కీర్తిశేషులు రామచంద్రారెడ్డి కి గ్రామంలోని సర్వే నెంబర్ 96/ ఊ లో మూడు ఎకరాల భూమి రామచంద్రారెడ్డి కి ముగ్గురు కుమారులు. ఇద్దరు కుమార్తెలు కలరు. పిల్లల వివాహ అనంతరం కుమారులకు సమ భాగాలలో భూపంపకం జరగగా నరసమ్మ రామచంద్రారెడ్డి ల పోషణ కోసం మూడు ఎకరాల భూమిని రామచంద్రారెడ్డి పేరుపై ఉంది. రామచంద్రారెడ్డి 2014 జనవరి 1న మరణించారు . రామచంద్రారెడ్డి మరణం అనంతరం తన భర్త పేరు పైగల భూమిని తన పేరున మార్చాలని నరసమ్మ నాటి నుండి నేటి వరకు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో జిల్లా కలెక్టర్ ను సంప్రదించగా అక్కడి నుండి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ పంచనామా చేసి తహసిల్దార్ కు అందజేసినప్పటికీ ఆ కాపీలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయకుండా తాసిల్దార్ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ నరసమ్మ తన కుమార్తెలు. కుమారుడు. మనవడితో కలిసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.

రాచకొండలో హరితార్పణం

- ప్రజాధనాన్ని వృథా చేస్తున్న అధికారులు
- కాగితాల్లోనే మొక్కలు నాటుతున్న అధికారులు

నవతెలంగాణ సంస్థాన్ నారాయణపురం

హరితరాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చుతున్నారు. మండలంలోని రాచకొండ ప్రాంతంలో మొక్కలు నాటేందుకు తీసుకెళ్లిన అటవీ అధికారులు నాటకుండానే రోడ్డు పక్కన పడేసిన దృశ్యం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నర్సరీల ద్వారా మొక్కలను పెంచేందుకు ప్రభుత్వం విత్తనం నుంచి మొదలుకొని మొక్కలు నాటి పోషించేందుకు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ అధికారులు మాత్రం వాటిని నాటకుండానే నాటినట్టుగా తప్పుడు నివేదికలు అందజేసి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నట్లు పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు. అందుకు నిలువెత్తు సాక్ష్యం రాచకొండలో ఇబ్బడి ముంబడిగా పడేసిన మొక్కలేనని ప్రజల



ఆరోపిస్తున్నారు. సంబంధిత వ్యాధికారులపై చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అటవీ అధికారులు మాత్రం రాచకొండలో ఐదు బీట్ల కింద 86103 మొక్కలు నాటినట్టుగా చెప్తున్నారు. నాటాల్సిన మొక్కలను పడేసి నాటినట్టుగా తప్పుడు రికార్డులు నమోదు చేసి ప్రభుత్వం నుంచి వాటి పోషణకు రావలసిన బిల్లులను యథేచ్చగా కాజేస్తున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి తోట్లు పడుతూ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న సంబంధిత అధికారులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రామాల్లో చేపడుతున్న పనులు త్వరిత గతిన పూర్తి చేయాలి

- ఎంపీడీఓ రమేష్ దీన దయాల్



నవతెలంగాణ -పెద్దవూర

గ్రామాల్లో ప్రభుత్వం తరుపున చేపడుతున్న వివిధ శాఖలకు సంబంధించిన పనులను లను త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దవూర మండల నూతన ఎంపీడీవో రమేష్ దీన దయాళ్ అన్నారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధిపనులపై ఎంపీడీఓతో నవతెలంగాణ ముఖాముఖి..

మండలం లో ఎన్ని క్రీడా ప్రాంగణాలు, శ్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు వున్నాయి?

మండలంలో 26 క్రీడా ప్రాంగనాలు,26 స్మశాన వాటికలు,25 పల్లె ప్రకృతి వనాలు ఉన్నాయి.

సంపద వనాలు ఎన్ని ఎకరాలలో చెట్లు నాటారు?

మండలం లో చలకుర్తి ఎడమ కాలువ టన్నెల్ వద్ద 24 ఎకరాలలో 11,250 మొక్కలు నాటాము. మహాత్మగాంధీ జాతీయ ఉపాది హామీ పథకం లో భాగంగా నాలుగేళ్లలో 40 లక్షల రూపాయలవ్యయం తో సంపద వనాల అభివృద్ధికి నిధులు విడుదల కానున్నాయి.

సంపద వనాలలో ఏఏ రకాల మొక్కలు నాటారు.?

సంపద వనాలలో చింత, ఉసిరి, వేప, రాగి, మర్రి, వెలగ, వెదురు, వంటి మొక్కలు నాటాము.

హరితహారం లో భాగంగా మండలం లో ఎన్ని మొక్కలు నాటారు.?

హరితహారం లోభాగంగా అన్ని డిపార్టు మెంట్లలో 1,95,107 మొక్కలు నాటారు. ఇంటిటింటికి 62,496 మొక్కలు పంపిణి చేశాము. మహాత్మా గాంధీ జాతీయ ఉపాది హామీ లో వున్న కాతా దారులు తమ ఆధార్ కార్డును వారి అకౌంట్ కు లింకు చేసుకోవాలి.

మండలం లో కొత్తగా ఎన్నిగ్రామ పంచాయతీలు మంజూరయ్యాయి?

మండలం లో మొత్తం 14 గ్రామ పంచాయతీ లకు నూతన గ్రామ పంచాయతీలు మంజూరయ్యాయి. మహాత్మగాంధి జాతీయ ఉపాధి హామీ కింద ఒక్కో పంచాయతీ కి 20 లక్షలు మంజూరవు తాయి.

ఏయే గ్రామాల్లో పనులు ఎంత వరకు జరిగాయి?

బసిరెడ్డిపల్లి లో ప్లాస్టింగ్ పనులు మాత్రమే వుంది, జయరాం తండాలో స్లాబ్ లెవల్, తుంగతుర్తి లో బునాదీ లెవల్ పనులు జరిగాయి. మిగిలిన గ్రామాల్లో ఇంకా పనులు ప్రారంభించ లేదు. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి.

గ్రామ పంచాయతీ నిర్మాణ పనులు పర్యవేక్షణ చేస్తున్నారా?

నిర్మాణ పనులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తున్నాము. పిఆర్ ఏఈ ఆధ్వర్యంలో ప్రతి రోజు పరిశీలిస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పతకాలు ప్రజలకు సక్రమంగా చేరుతున్నాయా?

ఆసరా పింఛన్లు, వికలాంగుల, ఒంటరి మహిళల పింఛన్లు అర్హులైన ప్రజలకు అందరికి అందుతున్నాయి. కార్యదర్శులు, సంభంధిత అధికారులు గ్రామాల్లో అన్ని రకాల సమస్యలపరిష్కారం కోసం విధులు నిర్వర్తిస్తున్నారు.

ఎన్ని పంచాయతీ లకు గ్రామ పంచాయతీ భవనాలున్నాయి?

పినవూర, తెప్పల మడుగు, పెద్దవూర లో మాత్రమేనూతన భవనాలు వున్నాయి. మిగిలినవి పాఠశాల భవనాలలో, కమ్యూనిటీ హాల్లో వున్నాయి. మరో 14గ్రామాలకు నూతన భవనాలు మంజూరయ్యాయి.

మండలం లో ఎంత మంది ఓటర్లు వున్నారు?

మండలం లో మొత్తం ఓటర్లు 44,121మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 16,225, మహిళలు 22,453 మంది ఉన్నారు.

రాష్ట్ర వైస్‌చైర్మెన్‌గా వెంపటి వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్‌చైర్మెన్‌గా వెంపటి వెంకటేశ్వరరావు నియామకమయ్యారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు.గతంలో వెంకటేశ్వరరావు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ చైర్మెన్ బాధ్యతలు నిర్వహించి ఆ పదవికే వన్నెతేవడంతో పాటు ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగేందుకు తన వంతు కృషి చేశారు. ఆయన నియామకమైన సందర్భంగా పలువురు ఆ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాజకీయ కమిటీ వైస్‌చైర్మెన్‌గా నియమించినందుకు అమరవాది లక్ష్మీనారాయణకు, సహకరించినందుకు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మా శెట్టి అనంతరాములకు కృతజ్ఞతలు తెలిపారు.



ఆరు గారెంటీలిస్తున్నాం..ఆదరించండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సోనియాగాంధీ విజయభేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో వస్తున్నామని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడారు.తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఆదివారం విజయభేరీ సభలో ప్రకటించిన 6 గ్యారెంటీ హామీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరు గారెంటీలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, టీపీసీసీ ఇన్‌చార్జి భాను ప్రకాష్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేషయ్య, పిన్నని కోటేశ్వరరావు, ఎంపీటీసీ పవన్, గ్రామ శాఖల అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, దాచేపల్లి భరత్ పాల్గొన్నారు.

ఆశాల సమ్మెను విజయవంతం చేయండి

- మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

తమ సమస్యల పరిష్కరించాలని ఈనెల 25 న చేపట్టే సమ్మెలో ఆశా వర్కర్ల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. ఆశా వర్కర్ల మండల నాయకురాలు ఎస్ జయమ్మ అధ్యక్షతన దామరచర్ల లో మంగళవారం జరిగిన ఆశా వర్క్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని , కోవిడ్ 19 సమయంలో ఆశా వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆ సమయంలో చనిపోయిన ఆశా వర్కర్లకు ఇంతవరకు ఇన్సూరెన్స్ అందించలేదని చెప్పారు. మిగతా వారికి ఇన్సూరెన్స్ చేయకపోవడం బాధాకరమని అన్నారు. గత కొన్ని నెలల నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కొన్ని సంవత్సరాల తరబడి పని చేస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం తగదని చెప్పపార. అదేవిధంగా వీరికి రావాల్సిన కనీస అల్ వెన్స్ ఇవ్వకపోవడంతో పాటు ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25న నిర్వహించే సమ్మెకు ఆశా వర్కర్లు ఐక్యంగా కదిలి వచ్చి సమ్మెలో పాల్గొన్న విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వాళ్ల డిమాండ్స్ గొంతెమ్మ కోరికలు కావని ఆయన అన్నారు. అవి న్యాయబద్ధమైన కోరికలు ఐనందున వెంటనే ప్రభుత్వం స్పందించి సమ్మెకు పోకముందే సమస్యలు



పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్ నాయక్ , మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు లక్ష్మీనారాయణ , జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మహేశ్వరి , సిఐటియు ఆశ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఎస్. జయమ్మ, డి. ఇందిరా అదేవిధంగా కన్వీనర్ బైరం దయానంద , పద్మ, శారద, కవిత, శ్రీదేవి, అడవిదేవలపల్లి ఆశా వర్కర్ల అధ్యక్ష కార్యదర్శులు కవిత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి బోగస్ హామీలు

- ప్రజలను మోసగించడం కాంగ్రెస్‌కు అలవాటు
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చేది ఉందా..ఇచ్చేది ఉందా అన్న తరహాలో బోగస్‌గా ఉన్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు.సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తుక్కుగూడ బహిరంగ సభలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలన్ని బోగస్‌వేనన్నారు.ప్రజలను మోసగించడం కాంగ్రెస్‌కు పరిపాటేనన్నారు.కాంగ్రెస్ చరిత్ర ఎప్పుడూ ప్రజల వైపు లేదన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్‌కు ఏనాడూ ఉండబోదన్నారు 48 ఏండ్లు పాలించిన తమ పాలనలో దేశంలో ఆకలి దారిద్ర్యాలకు కారణం కాంగ్రెస్సేనన్నారు. అధికారం కోసం ఇక్కడి నేతల స్క్రిప్ట్ ప్రకారం కాంగ్రెస్ అగ్రనేతలు ఇచ్చిన హామీలు బఫూన్, బుడ్డర్‌ఖాన్‌లను తలపించేలా ఉన్నాయని ఆరోపించారు.ఎలాగైనా అధికారంలోకి రావాలని రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే కాపీ చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.అమలుకు సాధ్యం కానీ అబద్ధపు హామీలు ఇచ్చే అలవాటు కేసీఆర్‌కు లేదని పేర్కొన్నారు.నూటికి నూరు శాతం చెప్పిన అమలు చేసి మేనిఫెస్టోలో చెప్పని పథకాలను సైతం ప్రవేశపెట్టిన నేత కేసీఆర్ అన్నారు.కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు.కాంగ్రెస్ వాళ్లు ఏలుతున్న ఏ ఒక్క రాష్ట్రం లో కూడా నిన్న ప్రకటించిన పథకాలు లేవన్నారు.రాష్ట్రానికో మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుందన్నారు.హైదరాబాద్‌లో చెప్పిన హామీలు కాంగ్రెస్



పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా? అంటూ మంత్రి ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో వారు ఇస్తున్న పెన్షన్లు ఎక్కడా వెయ్యి రూపాయలు కూడా దాటలేదన్నారు.కూట్లే రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీసిన చందంగా ఆ పార్టీ వ్యవహారం ఉందని విమర్శించారు.చైతన్య వంతులైన తెలంగాణ ప్రజల ముందు కాంగ్రెస్ పాచికలు పారవన్నారు.మోడీ పాలనతో విసుగు చెంది కేసీఆర్ వంటి ప్రత్యామ్నాయం లేనందునే ప్రజలు కర్నాటకలో కాంగ్రెస్‌కు ఓటేశారని తెలిపారు. తెలంగాణ పోరాటాలను కాంగ్రెస్ పదేపదే అవమానిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ సమావేశంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ పాల్గొన్నారు.

రూ.70 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-చింతపల్లి

'మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు' కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం బొత్యతాండలో సుమారు రూ.70 లక్షల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి పెద్దపీట వేసిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ కొర్ర దీప్ లాల్ నాయక్,యం.పి.టి.సి చందు నాయక్, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,యస్టి సెల్ ఉపాధ్యక్షుడు కొర్ర లాలు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకుంట్ల విజయ్,బి రాములు, బిచ్యనాయక్,బాల్ సింగ్ నాయక్,దండేటికార్ ప్రసాద్, రమావత్ బీమా నాయక్, సిమర్ల కృష్ణ యాదవ్,దాసరి తిరుపతి,గంటెల ఆంజనేయులు,రమావత్ మాంత్య నాయక్,రమావత్ రాజు,కొర్ర బాసు నాయక్,గోవర్ధన్,నరేష్, మోహన్,ముని, బిచ్యనాయక్,బాలు, నర్సింగ్, శ్రీను, గణేష్,కొర్ర రమేష్, బాలాజి నాయక్, ఆరెకంటి మురళి,సుమన్ నాయక్,యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ:


మంగళవారం చింతపల్లి మండలం బొత్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్యా తండా, మనిసింగ్ తాండలలో బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు,స్థానిక సర్పంచ్ కొర్ర దీప్ లాల్ నాయక్,యం.పి.టి.సి చందు నాయక్, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,యస్టి సెల్ ఉపాధ్యక్షుడు కొర్ర లాలు నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకుంట్ల విజయ్,బి రాములు, బిచ్యనాయక్,బాల్ సింగ్ నాయక్,దండేటికార్ ప్రసాద్, రమావత్ బీమా నాయక్, సిమర్ల కృష్ణ యాదవ్,దాసరి తిరుపతి,గంటెల ఆంజనేయులు,రమావత్ మాంత్య నాయక్,రమావత్ రాజు,కొర్ర బాసు నాయక్,గోవర్ధన్,నరేష్, మోహన్,ముని, బిచ్యనాయక్,బాలు, నర్సింగ్, శ్రీను, గణేష్, కొర్ర రమేష్, బాలాజి నాయక్, ఆరెకంటి మురళి,సుమన్ నాయక్,యువకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ అని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే గొంగిడి నిలయంలో మండలంలోని సాదివెల్లి, చిన్న కందుకూరు గ్రామాల నుండి గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు



ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి 350 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు ఐలయ్య, కొరటూరు నరసయ్య, జెట్ట సంపత్, దొడ్డి రాజు, దొడ్డి నరసయ్య, బీజేపీ సీనియర్ నాయకులు నల్ల జహంగీర్, వడపర్తి బాల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడ మల్లేశం, గడ్డం మల్లేశం, ఇంజ కనకయ్య, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఇంజ నవీన్, ఇంజ కుమారస్వామి, ఇంజ రవీందర్, ఇంజ రమేష్, జహంగీర్, కిరణ్, కొండ మాధవి, దొమ్మాట అన్నపూర్ణ, కటకం సత్తమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు, సాదువెల్లి డొంకెనం లక్ష్మయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న కందుకూరు కట్టె మల్లేష్, ఎంపీటీసీ చిన్న కందుకూరు ఎర్ర పోచయ్య, మాజీ సర్పంచ్ గుజ్జుక ఎల్లుబాయి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నేతి నరసింహారెడ్డి, మండల యువజన విభాగం సెక్రటరీ జనరల్ భీమగాని నరసింహ, మాజీ సర్పంచ్ చిన్న కందుకూరు నెమలి పాండు, మాజీ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గవ్వల రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ వంగపల్లి దుసరి కృష్ణ, భీమ గాని ముత్తయ్య, దొడ్డి శ్రీశైలం పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ దోపిడీని ఆపుతాం



- ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం
- ఏఐసీసీ కార్యదర్శి పీసీ విశ్వనాథ్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న కెసిఆర్ కుటుంబ దోపిడీని ఆపుతామని దోపిడీకి గురైతున్న బడ్జెట్ తోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహ ఇన్‌చార్జ్ పీసీ.విష్ణునాద్ అన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు భువనగిరి నియోజకవర్గానికి విచ్చేసి డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి , పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, జిట్టా బాలకృష్ణారెడ్డి,తదితరులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ రహదారి బంగ్లాలో విలేకరులతో మాట్లాడాతూ ఎక్కుగూడ కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ విజయవంతమైందని సభ విజయవంతానికి కృషిచేసిన ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్రంలో రాబోవు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో చేయబోవు 6 గ్యారంటీ పథకాలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఏ విధంగా తెలంగాణ రాష్ట్రం ఇస్తామని హామీ ఇచ్చి ఇచ్చామో అదేవిధంగా కచ్చితంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. దీనికి నిదర్శనం కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్న తీరే నిదర్శనమన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి కుటుంబంలోని మహిళకు నెలకు రూ. 2500, రూ. 500 కే గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రైతు భరోసా పథకం ద్వారా రైతులు కవులు రైతులకు ఎకరాకురూ. 15వేల రూపాయల పెట్టుబడి సహాయం, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేల ఆర్థిక సహాయం గృహజ్యోతి పథకం ద్వారా గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికిరూ. 5 లక్షలుఆర్థిక సహాయంయువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షలతో విద్యా భరోసా కార్డు, చేయూత పెన్షన్ ద్వారా ఆసరా పెన్షన్ రూ. 4000 పెంపు ఈ ఆరు గ్యారెంటీ పథకాలు కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు బూత్ లెవెల్ నుండి ఏఐసీసీ, సీడబ్ల్యుసి వరకు అన్ని స్థాయిలో ఉన్న నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి పనిచేస్తున్నామని ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 119 మంది ఏఐసిసి నాయకులు ఒకేరోజు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం పట్టణంలోని 27 వాడు జలీల్ పుర ప్రాంతంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బిర్ల ఐలయ్య, పీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, బర్రె జహంగీర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, దర్గాయి హరిప్రసాద్, బర్రె నరేష్, ఎండి బబ్లు, ఎండీ అవేస్ చిస్తి, పిట్టల బాలరాజు, నీలం పద్మ, గొద రాహుల్ గౌడ్, కౌన్సిలర్స్ ఎండీ నాజిమా సలావుద్దీన్, కైరం కొండ వెంకటేష్, ఈరపాక నరసింహ, పడిగల ప్రదీప్, చిక్కుల వెంకటేష్, కూర వెంకటేష్, కొల్లూరి రాజు, దర్గాయి దేవేందర్, వాకిటి అనంతరెడ్డి, గోధ శ్రీనివాస్ గౌడ్, కుక్కదూగు సోమయ్య, ఎండీ మజర్, రఫీయోద్దీన్, పాల్గొన్నారు.

మండలాన్ని స్వచ్ఛగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మండలాన్ని స్వచ్ఛగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛత హీ సేవ 2023 కార్యక్రమాన్ని సోమవారం సోలిపేట గ్రామంలో ఆయన జెండాఊపి ప్రారంభించి మాట్లాడారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణలో భాగంగా సోలిపేట గ్రామంలో కలియ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు పంచాయతీ ట్రాక్టర్‌కు చెత్తను అందించడం,తడి, పొడి చెత్తను వేరుచేసి అందించాలని కోరారు.ప్లాస్టిక్ వాడకుండా సహకరించాలని కోరారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం,స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, సర్పంచ్ శోభారాణి, ఉపసర్పంచ్ సుగుణమ్మ, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈదుల యాదగిరి,సీనియర్



నాయకులు బీరవోలు శేఖర్‌రెడ్డి,మేకల జయ రాములు,కందుల అశోక్‌రెడ్డి, బాదిని వీరయ్య, బొడ్డుశ్రీరాములు,చందా గోపాల్, ఉప్పుల వెంకన్న,రమావత్ జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నకొండూరులో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పర్యటన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చిన్న కొండూరు గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధికారులను వెంటబెట్టుకొని మంగళవారం రోజు పలు సమస్యలపై ఊరంతా కలియతిరిగారు.కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యలు నా దృష్టి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్త అని చెప్పారు.రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో మరింత ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.త్వరలో చిన్న కొండూరులో మరింత అభివృద్ధి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు చెక్క శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బక్క శంకరయ్య, వార్డు మెంబర్లు బోయిన నరసింహ యాదవ్,బండ్ల భాగ్యమ్మ బండ్ల శ్రీకాంత్,దోర్నాల సత్తిబాబు,సోషల్ మీడియా మండల కన్వీనర్ కానుకుర్తి శివ కుమార్,దోర్నాల నరేష్,మధు,శివ తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో ఎమ్మెల్యే సునీత గెలుపు ఖాయం

నవ తెలంగాణ-ఆలేరుటౌన్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి.సునీత మహేందర్ రెడ్డి 80, వేల భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని, ఆలేరు మండలం లోని రాఘవాపురం సర్పంచ్ బక్క రాంప్రసాద్ తెలిపారు. గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లెకు,ప్రతి గడపకు అందాయని పేర్కొన్నారు.మూడోసారి ముచ్చటగా కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయంగ కనపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో శీలం. రాంరెడ్డి,శీలం. మల్లారెడ్డి,బండ.అయిలయ్య,ఆరే. బాలరాజు,కరికి. మల్లేష్, ఉప్పలి. రాజు,మద్దెల. నరేష్,మామిడాల. బిక్షపతి,మామిడాల. రాములు తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పదంగా మహిళ మృతి

నవతెలంగాణ-చిట్యాల

అనుమానాస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన చిట్యాల పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం.. చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన రేగులగడ్డ కుమారస్వామి తన భార్య స్వాతి(28)తో కలిసి గత కొంతకాలంగా చిట్యాల పట్టణ కేంద్రంలో ఉంటున్నారు. అయితే, మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్వాతి ఫ్యాన్ కు ఉరివేసుకొని మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



రాజకీయజోక్యం లేకుండా పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, దళితబంధు, బీసీబంధు, మైనార్టీ బంధు లాంటి ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ బంధు గా మారాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి విమర్శించారు. మంగళవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులకు దళిత, బీసీ కులాలకు అందాల్సిన పథకాలు అధికార పార్టీ నాయకుల జోక్యంతో కేవలం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రకటించిన పథకాల కోసం పేదలు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని, ఓవైపు పథకాల కోసం వారు ఎదురుచూస్తుండగానే మరోవైపు అధికార పార్టీ నాయకులు గుట్టుచప్పుడు కాకుండా తమ వారిని ఎంపిక చేసుకుంటూ పేదలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, ప్రస్తుతం ప్రకటించిన గృహలక్ష్మి కింద కూడా పేదలను ఎంపిక చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజలు ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు చేస్తున్న మోసాలను గుర్తించి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఆయన వెంట ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య ఉన్నారు.

నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- మార్నింగ్ వాక్‌లో యువ దంపతుల దుర్మరణం
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పానగలు ఉదయ సముద్రం ప్రాజెక్టు దిగువన తెల్లవారుజామున చందనపల్లి రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. వివరాల్లోకి వెళితే నల్గొండ పట్టణంలోని పానగల్లు కు చెందిన ఓర్సు విష్ణు (34) సంవత్సరాలు, ఓర్సు స్వప్న (29) దంపతులు ఇద్దరు ప్రతిరోజు లాగానే మంగళవారం తెల్లవారుజామున ఉదయ సముద్రం దిగువన చందనపల్లి రోడ్డు వైపు వాకింగ్ కు వెళ్తుండగా గుర్తు తెలియని వాహన%శీ% ఢీకొని దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు విష్ణు జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాలలో కామర్స్ కాంటాక్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. కాగా సంఘటన విషయం తెలుసుకున్న టూ టౌన్ ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన చోటు చేసుకున్న తీరును పరిశీలించారు. మృతుని తమ్ముడు ఓర్సు ప్రమోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతులకు ఇద్దరు పిల్లలు, 6 సంవత్సరాల కుమారుడు,రెండు సంవత్సరాల కూతురు ఉన్నారు. వాకింగ్ కి వెళ్లిన దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో పానగల్ లో విషాద ఛాయలు అలముకున్నాయి.




22న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు

చౌటుప్పల్ రూరల్:దండు మల్కాపురం గ్రామంలోని కొలువై ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం హుండీ లెక్కింపు తేదీ ఈ నెల 22న శుక్రవారంఉదయం 10:00 గంటలకు అమ్మవారి దేవాలయ ఆలయం మండపంలో జరుగుతుందని ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఉత్తర్వులు పంపిన పర్యవేక్షణ అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

అంగన్వాబా సెంటర్ల తాళాలను పగులగొట్టి కొత్త తాళం వేసుకున్న సీడీపీఓ సూపర్వైజర్

తుర్కపల్లి:మండలం కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంతో సహా బిలియా నాయక్ తండ, మల్కాపూర్, బద్దూ తండా , కెసియా తండా, తిరుమలాపూర్ గ్రామంలోని రెండు అంగన్వాడి సెంటర్లతో కలిపి మొత్తం 7 అంగన్వాడి సెంటర్లకు మంగళవారం సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్ విజయ రాణి లు అంగన్వాడి సెంటర్ల తాళాలను పగులగొట్టి కొత్త తాళాలను వేసి వెళ్లారు.

ఐటిఐ ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

ఆలేరుటౌన్ : ఐటిఐ లో ప్రవేశాలకు ఈనెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆలేరు ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ బి. హరికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 20 ,21 ,22 , 23 తేదీలలో అడ్మిషన్ లు పరిశీలించనున్నట్టు పేర్కొన్నారు. అంతకుముందు చేసుకున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ 986684 3920 ఫోన్ నెంబర్ సంప్రదించాలని కోరారు

గణేశుడికి కౌన్సిలర్ దంపతుల ప్రత్యేక పూజలు

నాగార్జున సాగర్:నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సిద్ధివినాయక యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణేశుడికి అవార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్ దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని తొలి రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మధుసూదన్ నాగమణి, కస్తూరి, బుజ్జి సూర్య, శీను, రాకేష్, కోమల్, పవన్, అనిల్, శివ, బాబి, శివ సాయి, వెంకటేష్, నాగార్జున, నవరత్న కుమారి, లక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు

మునుగోడు:బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి, పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించిందని జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి రవి ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ పార్లమెంటు, శాసనసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ కు ఆమోదం తెలిపిన కేంద్ర క్యాబినెట్‌ను స్వాగతిస్తున్నామని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటూ ఓబీసీ రిజర్వేషన్ బిల్లును కూడా తీసుకురావాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్ట సభలో పెట్టాలి

నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి మొండి కత్తి లింగన్న మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐబిలో ఎస్సీ వర్గీకరణ కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని ఈ నెల 21, 22వ తేదీలలో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు, రేవూరి గురువయ్య మాదిగ, మిర్యాలగూడ డివిజన్ కోఆర్డినేటర్ జిల్లా నరేందర్, మాతంగి సైదులు, ఆకారపు సందీప్, చిన్న లింగం, పండ్ల గిరి, వెంకటయ్య, పోలేపాక ముత్యాలు పాల్గొన్నారు.

చింతపల్లి: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మండల ఇంఛార్జి సందే యేసు మాదిగ అధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర రిలే నిరహరదిక్ష ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వింజమూరు కృష్ణ మదిగ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరి కృష్ణ మాదిగ ,వస్కుల భరతయ్య,నల్ల శంకర్ , నల్లవెంకటయ్య,వురే భాస్కర్ ,నల్ల కాశయ్య, బుశిపాక శ్రీనయ్య, కోదుటి శంకర్,జంగయ్య,మధు,కంబలపల్లి రామకృష్ణ,ముసుకు వెంకటయ్య,ముసుకు శ్రీను,జిల్లా నాగేష్,నల్ల సైదులు,వింజమూరి సూర్య,విజయ్, ఊరే క్రాంతి,భూశిపాక మధు,కటేపాక సైదులు,ముసుకు గణేష్, అదిమళ్ల మాస్, చెన్నపాక రామకృష్ణ, బుశిపాక ప్రశాంత్ పాల్గొన్నారు.

తుది ఓటర్ జాబితా పారదర్శకంగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి

- ఉమ్మడి జిల్లా ఎలక్ట్రోలర్ అబ్జర్వర్ నిర్మల

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



తుది ఓటరు జాబితా పారదర్శకంగా, పక్కాగా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ నిర్మల సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్ఓ. లతో ఆమె మండలాల వారీగా ఫారం 6,7,8 దరఖాస్తులపై సమీక్షించారు. తుది ఓటరు జాబితా ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా, పారదర్శకంగా, పక్కాగా రూపొందించాలని అధికారులకు సూచించారు. జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ భాస్కరరావు వివరిస్తూ గత సెప్టెంబర్ 26, 27, ఈనెల 2, 3 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, జిల్లాలోని 421 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ట్రాక్టర్ల ద్వారా ఓటరు నమోదుపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రతి బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వివరాలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా భాగంగా ఓటు నమోదు, ఓటరు చైతన్యంపై విద్యా సంస్థలలో స్వీప్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి పి అమరేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ప్రోత్సక్ ప్రమోద్ కుమార్, కూర వెంకటేశం, ఈరపాక నరసింహ, సిపిఎం నుండి బట్టుపల్లి అనురాధ, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి కిరణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, తహసీల్దారులు, డిప్యూటీ తాసిల్దారు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలంటూ ధర్నా

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలం సింగారం గ్రామంలో 100 సంవత్సరాలుగా పూర్వీకుల కాలం నుండి గ్రామ కంఠం భూమిలో ఉన్న రోడ్డును, అదేవిధంగా కొంత భూమిని ఆక్రమించి రెండు రోజుల నుండి ప్రహరీగోడ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అధికారులు వెంటనే అక్రమ కట్టడాన్ని ఆపాలని కోరారు .గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుంబీకులు చేస్తున్న ఈ అక్రమ కట్టడానికి గ్రామ సర్పంచ్ అండగా ఉండి గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడి ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా చూడాల్సిన సర్పంచ్ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఆందోళన కలిగిస్తుందని ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, ఇటీవల గ్రామ పంచాయతీ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా అక్రమ కట్టడం ఆపడం లేదని ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు. వివాదాస్పద భూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రజల సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం కొద్దిసేపు గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద కూర్చొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో తిరిగి అద్వాన్నంగా ఉన్న మురుగునీటి కాలువలను పరిశీలించారు. పలు వార్డుల సభ్యులు సమస్యలను ఎమ్మెల్యే కు విన్నవించారు. ఎంపిటిసి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిస్కారానికి ముందుండాలని ఎమ్మెల్యే చెప్పారు. కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, పెద్ద సంఖ్యలో యువకులు, పాల్గొన్నారు.

రుణమాఫీ రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

నవతెలంగాణ-కొండామల్లేపల్లి

బ్యాంక్ అధికారులు రుణమాఫీ అయినటువంటి రైతులను ఇబ్బందులు పెట్టొద్దని బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్ , మండల వ్యవసాయ అధికారి వెంకన్నలు అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణమాఫీ అయినటువంటి రైతులు రోజువారి బ్యాంకులకు వచ్చి తమ వివరాలను తెలుసుకునేందుకు కోసం బ్యాంకుల వద్ద పడికాపులు కాస్తున్నారని బ్యాంక్ అధికారులు రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రుణమాఫీ అయినటువంటి రైతులందరికీ గడువు లోపల వారికి రుణమాఫీ డబ్బులను రెన్యువల్ చేసి రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ చేయాలని రుణమాఫీకి సంబంధించినటువంటి వివరాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వీలైనంత త్వరలో రుణమాఫీ అయినటువంటి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు వీరి వెంట మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

కైలాసపురంలో ఋషి పంచమి వేడుకలు

ఆలేరుటౌన్: ఆలేరు నియోజవర్గంలోని కైలాసపురంలో ఆలయ నిర్వాహకులు మంగళవారం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలోఋషి పంచమి వేడుకలు రేణుక మాత సన్నిధి లో నిర్వహించారు. ఈ సందర్భంగాజమదగ్ని మహర్షి రేణుకా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదం అందించారు. అనంతరం కుకునూరు పెల్లి (సిద్దిపేట జిల్లా)చెందిన కాపర్తి సాయి శంకర్ స్వప్న ఆధ్వర్యంలో అన్నదాత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య మోకు దెబ్బ జాతీయ సోషల్ మీడియా ఇంచార్జ్ సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ ఝాన్సీ రాణి గౌడ్, ఎస్ ఎన్ ఛానల్ సిఎండి శ్యామ శ్రీధర్ ప్రశాంతి,ఐవిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పొద్దుటూరు రమేష్ లక్ష్మి,ఉత్తమ అవార్డు గ్రహీత రత్న వెంకటేష్ గౌడ్,ఆలేరు మండలం మోకు దెబ్బ అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ సబిత, తునికి బొల్లారం గౌడ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

పెద్దవూర:మండలం లోని చలకుర్తి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల బాలబాలికలకు క్రీడా దుస్తులను పాఠశాల ఉపాధ్యాయు రాలు కాకుమాను సహదేవి మంగళవారం సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తన బావగారైన వేల్పుల దాస్ జ్ఞాపకార్థం స్పోర్ట్స్ దుస్తులను ఉచితంగా పంపిణి చేసినట్టు తెలిపారు. ప్రదానోపాధ్యాయులు జార్జ్ మాట్లాడుతూ ప్రతిఏడాది విద్యార్థులకు, అనాథలకు వెలుపుల దాస్ జ్ఞాపకార్థం దుస్తుల పంపిణీ చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సహదేవి కుమార్తెలు మౌనిక, మౌసమి, ఉపాధ్యాయులు సైదానాయక్, రేణుక, జెస్సిక, శ్యామ్, ఉమామహేశ్వరి, నారాయణ రెడ్డి, షాబుద్దీన్, విజయమ్మ ఉన్నారు.

క్రీడా ప్రాంగణాన్ని మార్చిన గ్రామ కార్యదర్శి

చౌటుప్పల్ రూరల్:పీపుల్ పహాడ్ గ్రామనికి కేటాయించిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయ వెనుక క్రీడా ప్రాంగణాన్ని రాత్రికి రాత్రే బోర్డును హై స్కూల్ ప్రాంగణంలో పెట్టినందుకు సర్పంచ్ మరియు గ్రామ కార్యదర్శిని అఖిలపక్ష నాయకులు నిలదీశారు.గ్రామ క్రీడా ప్రాంగణాన్ని ఎక్కడైతే కేటాయించారో అక్కడే ఉంచాలని గ్రామ కార్యదర్శి అడిగారు.తక్షణమే క్రీడా ప్రాంగణ బోర్డును మార్చాలని అఖిలపక్ష నాయకులు గ్రామ కార్యదర్శిని డిమాండ్ చేశారు.లేనియెడల గ్రామ కార్యదర్శి పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అఖిలపక్ష నాయకులు చెప్పారు.గ్రామ కార్యదర్శి పానుగోతు లచ్చిరాం స్పందించి వెంటనే గ్రామ పంచాయితీ తీర్మానం చేసిన స్థలంలో క్రీడా ప్రాంగణాన్ని ప్రతిష్టింప చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో దోసపాటి జంగయ్య గౌడ్, ఉప సర్పంచ్ నల్లంకి రాఘవేందర్ గౌడ్,ఎర్ర అంజయ్య,పిల్లి శంకరయ్య,యాదగిరి,బుగ్గ రాములు,అశ్విన్ కుమార్, తూర్పునూరి నరసింహ,తాళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు

క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్‌గా జాన్ శాస్త్రి

నల్గొండ కలెక్టరేట్:నల్గొండ జిల్లా క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్‌గా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రిని నియమించినట్లు తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డి. రాజేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాన్ శాస్త్రి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నల్గొండ, తుంగతుర్తి శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గాదరి కిషోర్ కుమార్ లకు ధన్యవాదాలు తెలిపారు.

గణేష్ నిమజ్జనానికి ముందస్తు ప్రణాళికలు

నాగార్జునసాగర్:గణేష్ నిమజ్జనోత్సవ నేపథ్యంలో అవసరమైన ముందస్తు ప్రణాళికను పకడ్బందీగా రూపొందించాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య పేర్కొన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని నూతన వంతెన వద్ద మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి తో కలిసి వినాయక నిమజ్జనంపై ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు కల్పన అంశంపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు భద్రత, క్రేన్ల ఏర్పాటు, విద్యుత్ దీపాల ఏర్పాటు, మంచినీళ్ల సదుపాయం, మెడికల్ సెంటర్ లు తదితర అన్ని విషయాలపై దృష్టి పెట్టాలని తెలిపారు. నిమజ్జన సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరితో పాటు పెద్దవూర తహసీల్దార్ సరోజ పావని, మున్సిపల్ కమిస్నర్ వీరారెడ్డి, స్థానిక ఎస్.ఐ సంపత్, ఆర్.ఐ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చరిత్రాత్మకం

పెద్దవూర:మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయం అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు నాగార్జునసాగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కంకణాల నివేదితరెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యావత్ దేశ మహిళల తరుపున మోడీ ప్రభుత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కచ్చితంగా పార్లమెంట్ ఉభయ సభల్లో కూడా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందుతుందని అన్నారు. సొంత పార్టీలో ఏ ఒక్క కమిటీలో మహిళలకు స్థానం ఇవ్వని బిఆర్ఎస్ పార్టీ అసలు రంగు ఎంఎల్సీ కవిత కథ ఇప్పుడు ఉబయ సభల్లో బిల్లుకు మధ్ధతు ఇచ్చేటప్పుడు బయట పడుతుందని ఆరోపించారు.

ఆర్మ్ నాల్గవ జాతీయ మహాసభలు ప్రారంభం

తిరుమలగిరిసాగర్:ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచి ఆర్ నాలుగో జాతీయ మహాసభలు మంగళవారం తమిళనాడులోని నమకల్ జిల్లా కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమైనాయి. ఈ సభలు మూడు రోజుల పాటూ జరగనున్నాయి. ఈ సభలను కేరళ రాష్ట్ర పరిశ్రమల మంత్రి పి రాజీవ్ ప్రారంభించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నమక్కల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ ఢిల్లీ బాబు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఆ తర్వాత మహాసభల నిర్వహణ కొరకు 8 కమిటీలను ఎన్నుకున్నారు. అర్హతల కమిటీ కన్వీనర్ గా శ్రీ రమావత్ శ్రీరామ్ నాయక్, తీర్మానాల కమిటీలో బండారు రవి కుమార్‌లను మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ బీజేపీ పాలన గిరిజన తెగల సంస్కృతి సాంప్రదాయాలను విగాతం కల్పించే విధంగా ఉందన్నారు. ఈ సభలో దేశ వ్యాప్తంగా 650 మంది ఉధ్యమకారులు పాల్గొన్నారని, తెలంగాణ నుంచి 46 మంది ప్రతినిధులు, నల్లగొండ జిల్లా నుంచి తెలంగాణ గిరిజన సంఘం నల్గొండ జిల్లా కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు పాపా నాయక్‌లు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం..మరో ప్రాణం బలి

- నిర్లక్ష్యం వల్లే లింగయ్య చనిపోయాడు
- పోలీసుల తీరుపై అనుమానం.. బంధువుల ఆరోపణ
- చికిత్స అందించిన కే షీట్ ఇవ్వాలని డిమాండ్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టర్

నల్లగొండలో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాకం రోజురోజుకు మితిమీరిపోతుంది. వైద్యశాఖ అధికారులు, పోలీసుల అండదండలతో మూడు పూలు, ఆరు కాయలు అన్న తీరుతో నిరుపేదల దగ్గర వైద్యం పేరుతో అధిక డబ్బులు వసూలు చేయడమే కాకుండా వారి ప్రాణాలకు ఎలాంటి హామీ ఉండదని మరోసారి రుజువు అయింది. జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్ లో గల సంకల్ప మల్టీ స్పెషాలిటీ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పల్లపు లింగయ్య (50)ను తలనొప్పి కారణంతో అతని బంధువులు సోమవారం ఉదయం 7 గంటల సమయంలో జిల్లా కేంద్రంలోని సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జాయిన్ చేశారు. ఆసుపత్రి వైద్యులు లింగయ్య కు అన్ని చికిత్సలు చేసి చికిత్స అందిస్తామని తెలిపినట్లు బంధువులు పేర్కొన్నారు. ఆసుపత్రిలో జాయిన్ అయినా అదే రోజు రాత్రి కూడా లింగయ్య కు విపరీతమైన తలనొప్పి రావడంతో లింగయ్య కుటుంబ సభ్యులు వైద్యులను సంప్రదించగా ఏమీ కాదని బదిలిచ్చినట్లు తెలిపారు.కాగా మంగళవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో లింగయ్య మరణించాడు. డోసు కు మించిన మందులు ఇవ్వటం, నిర్లక్ష్యంగా చికిత్స అందించడం ద్వారానే లింగయ్య మరణించారని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తున్నారు. లింగయ్య కు అందించిన చికిత్స కు సంబంధించిన వివరాల కే షీట్ ను అందివ్వాలని వారు డిమాండ్ చేయగా ఆస్పత్రి వివాహకులు కే షీట్ ను ఇవ్వలేదు.



కుటుంబ సభ్యులపై దాడి...

లింగయ్య మరణించడంతో రోధిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులపై ఆస్పత్రి నిర్వహకులు దాడి చేశారని లింగయ్య కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా ఆసుపత్రికి పెద్ద ఎత్తున పోలీసులు రావడం,వచ్చిన పోలీసులు విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోకుండా చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులతో మాట్లాడకుండా ఆస్పత్రి నిర్వహణకులకు పోలీసులు మద్దతు తెలపడం, అంతేకాకుండా జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేసే ఓ ఉద్యోగి ఆసుపత్రి వర్గానికి మద్దతుగా రావడం ఓ కింత ఆశ్చర్యానికి గురిచేసిందని చెప్పాలి.

ఆసుపత్రి వర్గాల వివరణ...

పల్లపు లింగయ్య మా వద్దకు చికిత్సకు రాగా సరైన చికిత్స నే అందించాం. కార్డియాక్ అరెస్టు కావడం వల్లే లింగయ్య మృతి చెందాడు. మేము అందించిన చికిత్సకు మృతికి సంబంధం లేదు.



16వ రోజుకు చేరిన సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలు మంగళవారం నాటికి 16 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరందాసు సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు హామీ ఇచ్చారని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేల్ ను వెంటనే అమలు చేస్తామని ఇచ్చిన నేటి వరకు ఆ హామీలు నెరవేర్చలేదని. సమగ్ర శిక్షాలో కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హెూదాల్లో ఉద్యోగాలు చేస్తున్న తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇటికాల రమేష్ ,సుంకోజు బిక్షం, ధన లక్ష్మీ పగిడిపాటి ప్రవీణ్, చరక వెంకట క్రిష్ణా, కొంపెల్లి రమేష్, అవుదొడ్డి గంగ రాజు, వి వెంకన్నఆర్ రామదాసు,కోట్లురు సతీష్, పల్లా నాగరాజు,బొమ్ము మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీ కొని రెండు ఎద్దులు మృతి

నవతెలంగాణ -పెద్దవూర

కారు రెండు ఎద్దులను ఢీకొట్టడంతో అవి అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం పెద్దవూర మండలం కుంకుడుచెట్టు తండా వద్ద చోటు చేసుకుంది.బాధితులు రమావత్ భోజ్య తెలిపినవివరాల ప్రకారం తన వ్యవసాయ పొలం నుండి అరక కట్టుకొని ఇంటికి బయలుదేరి వస్తుండగాతిరుమల గిరి సాగర్ మండలం పాశం వారి గూడెంగ్రామానికి చెందిన (టిఎస్ 05ఈఈ 7442)నంబర్ గల కారు అతి వేగంతో ఎదురుగా వస్తున్న రెండు ఎడ్లను తగలడంతో అవి అక్కడికక్కడే మృతి చెందయాయి.ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. కారులో వున్నా వారికీ స్వల్ప గాయాలయ్యాయి.ఎడ్లు మృతి చెందడం తోరైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దుల ధర సుమారు 1లక్ష 80వేలు ఉంటుందన్నారు. మాకు జీవనదారం ఎడ్లు కాబట్టి నష్టపరిహారం చెల్లించి తనను ఆదుకోవాలని కన్నీరు పెట్టుకున్నారు.

ఇక 32 స్థానాల్లో మహిళలే ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

మాడుగులపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల కన్వీనర్ పోరెడ్డి సురేందర్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు సంతోషం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో తెలంగాణలో 32 స్థానాలు మహిళలకు ఎమ్మెల్యేలుగా అవకాశం వస్తుందని, భారతదేశంలో 554 ఎంపీ స్థానాలకు గాను 181 స్థానాలకు మహిళలు ఎంపీలుగా కాబోతున్నారని అన్నారు. మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

నవ తెలంగాణ-మర్రిగూడ

బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వడ్డే సైదులు దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో లపంగి కృష్ణ, లపంగి రత్నం, తదితరులు, పాల్గొన్నారు.

5000 మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల అభివృద్ధి ప్రదాత దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా మంగళవారం వారు కొండమల్లేపల్లి మండల పరిధిలోని, దేవరకొండ పట్టణంలోని ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలలోని 5000 మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళుతున్నామని కొండమల్లేపల్లి మండలాలని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేటటువంటి విద్యార్థులందరూ క్రమశిక్షణతో పట్టుదలతో చదివి ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

నిక్షయ్ మిత్ర పోషకాహార కిట్స్ అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

క్షయ వ్యాధి గ్రస్తులకు "పోషకాహార నిక్షయ్ మిత్ర " కిట్స్ ను జిల్లా ప్రోగ్రామ్ అధికారి బుసిరెడ్డి అరుంధతి రెడ్డి మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆయుష్మాన్ భవ పథకంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలల పాటు ఆరోగ్యం అందించేందుకు గాను నిక్షయ్ మిత్ర కిడ్స్ ను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి రామకృష్ణ, క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, సీనియర్ ట్రీట్ మెంటు సూపర్ వైజర్ పర్యవేక్షకులు బి పద్మ, ఫార్మసిస్ట్ అల్లిగ్రేడ్, గీతాంజలి, ఏ శ్రీనయ్య, సీనియర్ అప్డేంట్ పి సురేందర్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

నవతెలంగాణ-మర్రిగూడ

ఎస్‌సీజీఎఫ్ఐ దేవరకొండ డివిజన్ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలలో అండర్14 బాలికల విభాగం ఖోఖో ఆటలో మర్రిగూడ మండలం ప్రథమ స్థానాన్ని, అండర్ 17 బాలిక విభాగం ఖోఖో ఆటలో ద్వితీయ స్థానాన్ని, అండర్ 17 బాలుర విభాగం ఖోఖో ఆటలో ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులను, ఫిజికల్ డైరెక్టర్ రామ్ నరేష్ ను మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదర్శ పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

పెట్రోల్ బంకుల తనిఖీ

నవతెలంగాణ-నార్కట్ పల్లి

మండల పరిధిలోని లో ఎల్లారెడ్డిగూడెం చెరువుగట్టు , నార్కట్ పల్లి నందు గల హెచ్ పీ సీల్ , ఐ ఓ సి ఎల్ , ఎస్ ఆర్ పెట్రోల్ బంక్ లను డి సి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, లీగల్ మెట్రోలజీ రామకృష్ణ , సివిల్ సప్లై సిబ్బంది తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. పెట్రోల్ బంక్ నందు గల సేల్స్ , స్టాక్ ను పరిశీలించారు పెట్రోల్ బంక్ యాజమాన్యానికి పెట్రోల్ డీజిల్ సక్రమంగా వినియోగదారులకు అందేటట్లు చేయాలని పెట్రోల్, డీజిల్ అందుబాటులో స్టాక్ ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు. పెట్రోల్ బంకు నందు టాయిలెట్స్ , గాలి పంపులు కూడా సక్రమంగా నిర్వహణ చేయవలసిందిగా డి సి ఎస్ ఓ పెట్రోల్ బంక్ యాజమాన్యానికి ఆదేశించినారు.

2.80 కోట్లతో వరద నీటి కాలువ పనులు

- వారంలో పనుల ప్రారంభం
- మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి రమణాచారి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో 2.80 కోట్ల ప్రత్యేక నిధుల (స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్) తో నల్లగొండ పట్టణంలోని ఆరవ వార్డులో వరదనీటి కాలువ పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి తెలిపారు.సోమవారం ఆరో వార్డులో పర్యటించిన కమిషనర్ విలేకరులతో మాట్లాడారు. వార్డు అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వరదనీటి కాలువ పనులను చేపిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతినగర్ నుండి అక్షయ గార్డెన్ అక్కడి నుండి కలెక్టరేట్ వద్ద గల హెలిపాడ్ ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్ వరకు కాల్వ నిర్మాణ పనులను జరుగుతాయని తెలిపారు. వారం రోజుల్లో పనులు ప్రారంభం చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంట ఆరవ వార్డు కౌన్సిలర్ కరుణాకర్ రెడ్డి, డిఈ వెంకన్న, ఏఈ దిలీప్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వినాయక మండపాల వద్ద బీఎల్ఆర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)నియోజకవర్గంలోని సోమవారం పలు మండపాలవద్దకువెళ్లిపూజ కార్యక్రమంలలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు.మిర్యాలగూడ 20వ వార్డు కోదండ రామాలయం లో ప్రత్యేక పూజలు చేసిన బిఎల్ఆర్ కు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ పర్యావరణాన్నికాపాడుకునేలా ఉండాలని ప్రతి ఒక్కరు కూడా మట్టి గణపతి పూజించాలని వాటిని నీటిలో నిమజ్జనం చేస్తే మట్టిలో ఉన్నటువంటి ఔషధ గుణాలు ప్రజలకు అదేవిధంగా పంట పైరులకు ఆరోగ్యాన్ని ఇచ్చేలా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కౌన్సిలర్ దేశిది శేఖర్ రెడ్డి పట్టణ గణేష్ కమిటీ ఉత్సవ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు గార్లపాటి పండిత్ రెడ్డి, బండారు నరసింహ, పుట్ట దయాకర్ రెడ్డి, బొజ్జ మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మందడి కిషోర్ రెడ్డి, రంగా పసుపులేటి రాజు, నామిరెడ్డి రమేష్ రెడ్డి, మోహన్, రామిరెడ్డి, బొగ్గారపు యాదగిరి, సాదు గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : కేతేపల్లి తాసిల్దార్ మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పండుగ వేడుకలను ప్రజలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లోని యువకులు, భక్తులు ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంఠ పాలలో వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేతేపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు. సోమవారం వివిధ గ్రామాల్లోని వినాయక విగ్రహ ప్రదేశాలను, మంఠ పాలను పరిశీలించారు.

ఆలేరుటౌన్ : ఆలేరు పురపాలక సంఘంలోని 12 వార్డులలో , బహదూర్ పేట, సాయి గూడెం, మండలంలోని కొలనుపాక, రాఘవాపురం, బైరాన్ నగరం, పటేల్ గూడెం శ్రీనివాసపురం, శివలాల్ తండా, క%శీ%ది గడ్డ తండా, గుండ్లగూడం, టంగుటూరు, మదనపల్లి ,తూర్పు గూడెం, గొలనుకొండ, మంతపురి, శర్వానాపురం, మధిర గ్రామాలలో వినాయక చవితి పర్వదిన వేడుకలు ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వడవాడాలలో గణనాదులని నెలకొల్పారు . గణేష్ మండపాల ముందు మామిడి తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు . శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సమ్మె కారణంగా అంగన్వాడి కేంద్రాలు మూతపడకుండా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సేవలను అందిస్తున్నట్లు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, పిడి మెప్మా శాఖల అధికారులను సమన్వయం చేసుకోవడం ద్వారా సమ్మె చేస్తూ మూతబడిన 994 అంగన్వాడీ కేంద్రాలను గ్రామాలలో పంచాయతీ సెక్రటరీ ద్వారా, పట్టణాలలో రిసోర్స్ పర్సన్స్ ద్వారా కేంద్రాలను స్వాధీనం చేసుకొని వివోఏ, ఆశాలు, ఆర్పీలతో కేంద్రంలో సేవలు అందించుటకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసి మంగళవారం సేవలను యధావిధిగా కొనసాగించారు. అందులో భాగంగా గర్భిణీ, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారాన్ని 15 రోజులకు సరిపడా టేక్ హెూమ్ రేషన్ గా అందించడం జరుగుతుందని, పూర్వ ప్రాథమిక విద్య మూడు నుంచి ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు అందించుటకు టీ సాట్ లింక్ తల్లిదండ్రులకు షేర్ చేయడం ద్వారా అందించబడుతోందని తెలిపారు.